


నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
శుక్రవారం 5-4-2024 పేజీలు 12
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

## పెందుర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురి మృతి, ఏడుగురికి గాయాలు





పెందుర్తి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: విశాఖ జాతీయ రహదారిపై గురువారం మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటన పెందుర్తి సమీపంలోని అక్కిరెడ్డిపాలెంలో చోటు చేసుకుంది. వ్యాన్‌ను లారీ ఢీ కొట్టిన ఘటనలో వారంతా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కేజీహెచ్‌కు తరలించారు. మృతుల్ని పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు వాసులుగా పోలీసులు గుర్తించారు. టాటా ఏస్ వ్యాన్ లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని, పూర్తి వివరాలు ఆరా తీస్తున్నామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

**పెళ్లికి వెళ్లి తిరిగొస్తుండగా**

కొవ్వూరు దరి తాళ్లపాలెంనకు చెందిన 10మంది విశాఖలో జరిగిన పెళ్లికి టాటా ఏస్ వ్యాన్ లో వచ్చారు.

పెళ్లి అనంతరం తిరిగి కొవ్వూరు వెళ్లిపోతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యాన్ లో ఉన్న 10మందిలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా ఏడుగురుకి గాయలయ్యాయని పోలీసులు తెలిపారు.

## బొత్స ఝాన్సీ దూకుడు!

### -ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ ఎంపీ అభ్యర్థి
### -బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

ఉత్తరాంధ్రలో.. అందునా విశాఖ ఉమ్మడి జిల్లాలో ఎన్నికలెప్పుడొచ్చినా లోకల్, నాన్ లోకల్ టాపిక్ తెరపైకి వస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఇదే అంశం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. విశాఖ ఉమ్మడి జిల్లాలో విశాఖ, అనకాపల్లి పార్లమెంటు స్థానాల్లో లోకల్, నాన్ లోకల్ అభ్యర్థుల మధ్యనే ఎన్నికల పోరు సాగనుంది. ఈ పోరులో ఓటర్లు ఎవరిని ఆదరిస్తారన్నదే ఆసక్తికరంగా మారింది. ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి అవుతున్న వలస నేతలు ఉత్తరాంధ్రపై ఆధిపత్యం చలాయిస్తూ వస్తున్నారు. విశాఖ పార్లమెంట్ స్థానానికి సంబంధించి ఎన్నికల సమయంలో లోకల్, నాన్ లోకల్ చర్చ సాగేది. ఇప్పటి వరకూ ఇప్పుడు అనకాపల్లి నియోజకవర్గం లోనూ ఈ రచ్చ మొదలైంది. ప్రస్తుతం విశాఖలో లోకల్ నినాదంతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. స్థానిక ప్రాంతానికి చెందిన విద్యావంతురాలు, మాజీ ఎంపీ, ఉత్తమ పార్లమెంటీరియన్, వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మిగతా 2లో

## బూడి మళ్లీ మాడుగులకే!

### -అనూరాధకు ఎమ్మెల్సీ హామీ!
### -అనకాపల్లి ఎంపీ స్థానం గవర్లకేనా?
### -వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు





,(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడును మళ్లీ వెనక్కి వెళ్లనున్నారు. ప్రస్తుతం ఈ మాటే రాజకీయవర్గాల్లో మిగతా 2లో

## ఆడారికి జన నీరాజనాలు

### పశ్చిమలో వైసీపీ జెండా ఎగరెస్తామని ఆనంద్‌కుమార్ ధీమా
### ఎమ్మెల్యే గా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ



12 లో

## బటన్ నొక్కుడు-బుక్కుడు

### - రాజధాని బిల్డింగులూ తాకట్టు -దిష్టిబొమ్మల్లా జగన్ హద్దురాళ్లు
### -వైకాపా పాలనపై కూటమి అభ్యర్థి గొండు శంకర్ విమర్శలు



శ్రీకాకుళం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ : శ్రీకాకుళం రూరల్ మండలం పొన్నాం, నవ్వనంబాడు, బమ్మిడివానిపెట, గొల్లపేటలలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఆభర్ధి గొండు శంకర్ ప్రజాగళం పేరుతో ప్రచారం నిర్వహించారు. అలాగే గార మండలం అంపోలు పంచాయితీ చల్ల పేట గ్రామం లో శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగు మిగతా 2లో

## పుష్ప శ్రీవాణి ప్రచార ప్రారంభం అదుర్స్

### అడుగడుగునా ప్రజల నీరాజనం మేలు జరిగిందంటేనే మరో అవకాశం ఇవ్వండి
### -ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి పిలుపు



పార్వతీపురం ఏప్రిల్ 4 మేజర్ న్యూస్... రాష్ట్రంలోనే కురుపాం నియోజకవర్గానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టిలో ప్రత్యేకమైనదని తన పట్ల తన కుటుంబం పట్ల సీఎం జగన్ కు ఆదర అభిమానం మక్కువ ఎక్కువ అని అది కేవలం కురుపాం నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం జగన్ కున్న అభిప్రాయం మూలంగానే వచ్చిందని కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి మిగతా 2లో



# బొత్స ఝాన్సీ దూకుడు

మొదటిపేజీ తరువాయి

ప్రచారంలో దూసుకు పోతున్నారు. విశాఖ పార్లమెంటుపరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ప్రచారాన్ని మరింత విస్తృతం చేశారు. ఏ ప్రాంతానికి వెళ్లినా బొత్స ఝాన్సీకి బ్రహ్మరథం పడుతున్నారు. స్థానిక ప్రాంతానికి చెందిన మహిళ, విద్యావంతురాలు, అందులోనూ రాజకీయ కుటుంబానికి చెంద´డంతో ప్రజలు నిరాజనాలు పలుకుతు న్నారు. ఎక్కడికి వెళ్లినా.. మహిళలు హారతు లిచ్చి.. పూలమాలలతో ముంచేత్తుతున్నారు. ఉత్తరాంధ్ర సమస్యలపై పార్లమెంట్‌లో గతంలో గళమెత్తిన బొత్స ఝాన్సీని గెలిపించేందుకు స్థానికులు నడుంబిగించారు. రాజకీయలకతీతంగా కూడా బొత్స ఝాన్సీకి మద్దతుగా యువత ముందుకొస్తున్నట్టు తెలుస్తోంది.

# బూడి మళ్లీ మాడుగులకే!

మొదటిపేజీ తరువాయి

పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఆయన మళ్లీ మాడుగుల స్థానం నుంచి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగానే పోటీ చేయనున్నట్టు భోగట్టా. అధిష్టానం ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిసింది. వైసీపీ రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాలకు తొలుత అభ్యర్థులను ప్రకటించినప్పటికీ.. అనకాపల్లి సీటును మాత్రం ఖరారు చేయలేదు. బీసీ సామాజికవర్గానికి కేటాయించి.. ఆ సీటును ఖాళీగా ఉంచేశారు. ఆ తర్వాత అనూహ్యంగా మాడుగుల ఎమ్మెల్యేగా ఉన్న బూడి ముత్యాలనాయుడు పేరును ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. ఆయన స్థానంలో ఆమె కుమార్తె, కె.కోటపాడు జెడ్పీటీసీ అభ్యర్థి ఈర్లె అనూరాధ పేరును ఖరారు చేశారు. ఇదే క్రమంలో అటు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పైలా ప్రసాద్‌ను మార్చి గవిరెడ్డి రామానాయుడుకు కేటాయించనున్నట్టు తెలియడంతో వైసీపీ అధిష్టానం కూడా ఈ సీటుపై దృష్టి సారించింది. తిరిగి బూడి ముత్యాలనాయుడ్కైతేనే గవిరెడ్డికి గట్టి పోటీ ఇస్తారని సర్వేల్లో తేలడంతో మార్పు అనివార్యమైనట్లుగా తెలిసింది. అలాగే అనూరాధకు న్యాయం చేసేలా భవిష్యత్తులో ఎమ్మెల్సీ ఇస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలియవచ్చింది. ఇప్పటికే చర్చలు కూడా ముగిసినట్లు సమాచారం. అలాగే అనకాపల్లి ఎంపీ సీటును గవర సామాజికవర్గానికి కేటాయిస్తే బాగుంటుందని వైసీపీ భావిస్తున్నట్లుగా భోగట్టా. అనకాపల్లి జిల్లాలో గవర్లకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడంతో ఆ సామాజికవర్గం కొంత అసంతృప్తిగా ఉంది. ఇలాంటి నేపథ్యంలో ఆడారి రమాకురి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అనకాపల్లి ఎంపీగా ఆమె పేరు దాదాపు ఖరారైందనే వార్తలు వస్తున్నాయి. ఏమైనా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా అనకాపల్లి జిల్లాలోని ఎంపీ, మాడుగుల అసెంబ్లీ స్థానాలపై

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

**విజయనగరంబ్యూరో, ఏప్రెల్ 04,మేజర్‌న్యూస్:** ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి గురువారం ప్రారంభించారు. మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గాల మ్యాప్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని మీడియాకు అందించేందుకు ఈ మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా అందిన ఫిర్యాదులను కలెక్టర్ వివరించారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదు వచ్చినా, దానిపై విచారణ చేయించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన దగ్గరనుంచి నేటివరకు వివిధ మార్గాల్లో 280 ఫిర్యాదులు వచ్చాయని, వీటిలో 276 ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. సివిజిల్ ద్వారా 121, కాల్ సెంటర్‌కు 41, ఎన్‌జిఎస్‌పి పోర్టల్ ద్వారా 66, మీడియా ద్వారా 50, సోషల్ మీడియా ద్వారా 2 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు కోటి రూపాయల విలువైన నగదు, మద్యం, వివిధ రకాల వస్తువులను సీజ్‌చేసినట్లు చెప్పారు. దీనిలో రూ.11.20 లక్షల నగదు, రూ.35.03 లక్షల విలువైన మద్యం, రూ.20.83 విలువైన డ్రగ్స్, రూ.2లక్షల విలువైన ఆభరణాలు, రూ.30.02 లక్షల ఇప్పటివరకు 15 మంది వలంటీర్లను తొలగించామని, ఇద్దరిపై కేసులు నమోదు చేశామని, ఇద్దరు రేషన్ డీలర్లపైనా కేసులు పెట్టామని, ఇద్దరు రేషన్ డీలర్లను తొలగించామని, రాజకీయ పార్టీలపై ఇప్పటివరకు 11కేసులు నమోదు చేశామని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, సిపిఓ పి.బాలాజీ, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, పాత్రికేయులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన కలెక్టర్

ఎన్నికల కంట్రోల్ రూమును జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సందర్శించారు. వివిధ విభాగాల వద్దకు వెళ్లి, ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు, తీసుకున్నచర్యలపై ఆరా తీశారు. అధికారులతో చర్చించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, ఇతర అధికారులు పాల్గొన్నారు

# పుష్ప శ్రీవాణి ప్రచార ప్రారంభం అదుర్స్

మొదటిపేజీ తరువాయి

అభివర్ణించారు. నియోజకవర్గ నలుమూలల ప్రజలు తనని ఓ ఆడపడుచుల అక్కున చేర్చుకొని గత పదేళ్లుగా ఆశీర్వదిస్తున్నారని మీ మద్దతు అండదండలతోనే రాజకీయ జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించానని అయినప్పటికీ సదా మీ సేవలోనే ఉండే సంతృప్తి వేరెక్కడా ఉండదని అదే మమకారాన్ని మరో మారు చూపించి తనను ఎమ్మెల్యేగా గెలిపించుకొని కురుపాం నియోజకవర్గ ప్రజలు తమ గౌరవాన్ని చాటుకోవాలని పాముల పుష్ప శ్రీవాణి పిలుపునిచారు. గురువారం ఉదయం మంచి ముహూర్తం సందర్భంగా నియోజకవర్గంలో ఈశాన్య దిశ జిఎం వలస మండలం తుంబలి అల్లువాడ జోగుల దొమ్మ పంచాయతీ గ్రామాల్లో సుడిగాలి ప్రచార సభలను నిర్వహించి ఇంటింటా ప్రచారాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు, వెంటరాగా పెద్ద ఎత్తున కొనసాగించారు. ప్రారంభ ప్రచారం కావడంతో యువత జోష్ తో పాల్గొని నాయకులు ఆలోచన మేరకు ఆమె పర్యటన విజయవంతంగా సాగింది. అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పడుతూ ఆడపడుచులు హారతులు ఇస్తూ గ్రామాల్లోకి ఆమెను సాదరంగా స్వాగతిస్తూ మా ఆలోచన జ్ఞాపకం నువ్వే అంటూ కొనియాడుతూ పులకింప చేశారు. ఆయా ప్రచార సభల్లో ఆమె మాట్లాడుతూ ఎల్లవేళలా మీ ఆడపడుచు లా మీ సంతోషంలో చిరునవ్వులా ఉంటానని మీ ఆనందంలో చిరుదివినై వెలుగుతానని అన్నారు. నియోజకవర్గం గురించి గానీ నియోజకవర్గ సమస్యల గురించి గానీ అవగాహన లేని ఆలోచన లేని నాయకులు ఈరోజు ఎన్నికల సమయాన ప్రజల ముందుకు వచ్చి ఏవో మభ్య మాటలు చెబుతూ మోసగించాలని చూస్తున్నారని నిజంగా నియోజకవర్గానికి మేలు జరిగిందంటే లేదా అభివృద్ధి జరిగిందంటే మరో మారు తనకు అవకాశం ఇవ్వాలని ఆ ధైర్యంతోనే మీ గడపకు వచ్చి ఓటు అడుగుతున్నామని అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి కూడా గత ఐదేళ్లలో అధికారంలోకి వచ్చిన తర్వాత కని విని ఎరుగని రీతిలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి చేపట్టామని ధైర్యంగా చెప్పి ఓట్లు అడగాలని విపక్ష విపత్కర కూటమి మాదిరి కల్లబొల్లి మాటలు చెప్పే పరిస్థితి వద్దని ఉద్ఘటించారు. నియోజకవర్గంలో తన హయాంలో మారుమూల గ్రామాలకు సైతం రోడ్ల నిర్మాణం జరిగిందని విద్యా వైద్య రంగాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం పేరిట వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి ఆసుపత్రులు పాఠశాలల అభివృద్ధికి నోచుకున్నాయని గుర్తు చేశారు. మరింత ముఖ్యంగా ప్రతి గిరిజన తండాలో నిరుపేద గిరిజన కుటుంబాలకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు కంచెనుగా ఒకటో తేదీన వలంటీర్ల వ్యవస్థ ద్వారా అందించే ఘనత సీఎం మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎన్నికల సమయాన ఈసీ నిబంధనల మేరకు వాలంటీర్ల వ్యవస్థను ప్రత్యేకించి తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు కుటీల యత్నంతో దూరం చేయడం మూలంగా గత నాలుగు రోజులుగా వృద్ధులు వితంతువులు వికలాంగులు పింఛన్ అందుకోవడానికి ఏ మేరకు ఇబ్బంది పడ్డారో ఆందోళన చెందుతున్నారో రాష్ట్రమంతా తెలిసిందేనని ఇదే పరిస్థితి ఊహించని విధంగా జగన్మోహన్ రెడ్డి పొరపాటున సీఎం కాకపోతే భవిష్యత్తులో ఆయా వర్గాలకు సంక్షేమ పథకాలు అందడం గగనమేనని పేద ప్రజల అభ్యున్నతికి సంక్షేమ పథకాల అమలకు రాష్ట్ర అభివృద్ధికి మరోమారు జగన్మోహన్ రెడ్డికి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేయడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తుకు నాంది పలకడం అని నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు పార్లమెంట్ సభ్యురాలుగా తనుజారానికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజల అభిమానాలు చాటుకోవాలని కోరారు. వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రు చర్ల పరీక్షిత్ రాజు మాట్లాడుతూ శత్రుచర్ల కుటుంబం చినమేరంగి కోట పేదల ఆశల తండ్రి దివంగత నేత శత్రుచర్ల చంద్రశేఖర్ రాజు ఎల్లవేళలా పేద బడుగు బలహీన వర్గాల చేయూత కోసం నిలిచారని అది నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిందేనని తమ రెండు కళ్ళల్లో ఒకటి ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మరొకటి బీసీ బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు కోసం ఉన్నవే తప్ప శత్రుచర్ల కోట ఎప్పుడు స్వార్థం కోసం పనిచేయలేదని నియోజక వర్గ ప్రజలంతా తమ వెన్నంటే ఉండి కౌరవ సైన్యం మాదిరి కూటమి రూపంలో వస్తున్న ఉపద్రవాలను ఆ అడ్డుకొని తన కుటుంబాన్ని రక్షించుకొని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు కరోనా కష్టకాలంలో కనిపించని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ఎన్నికల మాయ చేయడానికి ముందుకు వస్తున్నారని గుర్తు చేశారు కష్టకాలంలో కూడా జగన్మోహన్ రెడ్డి మీ వెంటే ఉండి ప్రతినెలా సంక్షేమ పథకాలను ఆపకుండా అందించి పేదలను ఆదుకున్నారని కృతజ్ఞతా భావంతో రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అభివృద్ధికి చోటే వాళ్ళని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బటన్ నొక్కుడు-బుక్కుడు

మొదటిపేజీ తరువాయి

మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ ఇంటింటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాలు ప్రచారం చేపట్టారు. అనంతరం గొండు శంకర్ పలు చెరువుల వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించి వేతనదారులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో అవినీతి, అరాచకాలు తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. చెప్పుకోవడానికి రాజధాని అని లేకపోయినా తెలుగుదేశం హయాంలో అమరావతిలో నిర్మించిన భవనాలను కూడా తాకట్టు పెట్టారని ఏద్దేవా చేసారు. బటన్ నొక్కుడు మరోవైపు బొక్కుడు తప్ప సంక్షేమం లేదని విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పులాంధ్ర మార్చారని మండిపడ్డారు. జగన్ కు ఫోటోల యావ ఎక్కువైందని, చివరకు మన భూముల పట్టలపై కూడా ఆయన ఫోటోలు పెట్టుకున్నారని, సరిహద్దు రాళ్లపై కూడా ఆయన ఫోటోలు పెట్టి దిష్టి బొమ్మల్లా మార్చారని విమర్శించారు. ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను దోచుకుంటున్నారని ఆరోపించారు. నాసిరకం మద్యంతో మహిళల తాళిబొట్లు తెంపేసి వారి జీవితాలను నాశనం చేసారన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, మోదీ సహకారంతో ఎన్ డి ఎ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. యువతను ప్రోత్సాహించాలన్న లక్ష్యంతో తనకు చంద్రబాబు టికెట్ కేటాయించారని తెలిపారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తనకు సామాన్యుల కష్టాలు తెలుసన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యంగా వ్యవసాయధారిత కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని.. ఈ అయిదేళ్లలో సాగునీటి కాలువల పనులు జరగలేదని దీంతో రైతన్నలు కష్టాలు పడుతున్నారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని,లింక్ చానెల్స్, సాగునీటి కాలువలు ఆధునీకరించి సాగునీరందిస్తానని హామీ నిచ్చారు. పొన్నాం స్మశానానికి రహదారి కల్పించాడానికి ప్రాధాన్యతను ఇస్తానని చెప్పారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లో రహదారులు, డ్రైనేజిల నిర్మాణం చేస్తామన్నారు. నాడు మహిళల కన్నీరు తుడుస్తూ దీపం పథకం అమలు గ్యాస్ కనెక్షన్స్ ఇస్తే ఈ ప్రభుత్వ హయాంలో గ్యాస్ ధరలు పెరిగి గుడిబండగ మరి ఆటకేక్కాయని, ఇప్పుడు మళ్ళీ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. అదేవిధంగా తల్లికి వందనం పేరిట విద్యార్థుల చదువులకు ప్రతి ఒక్కరికి ఎటువంటి కోతలు లేకుండా 15 వేలు అందజేస్తామన్నారు. తన గెలుపు ఖాయమని వైకాపా నేతల వెన్నులో వణుకు మొదలైందని, అందుకే తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. గొండు శంకర్ ఎవరో ప్రజలకు తెలియదంటూ తనకు ప్రచారం కల్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పినా వారి మాయమాటలు నమ్మొద్దని శంకర్ పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా కింజరాపు రామ్మోహన్నాయుడుకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని, అదేవిధంగా తనను ఎమ్మెల్యేగా ఆదరించి అసెంబ్లీకి పంపించాలని అభ్యర్దించారు. ఈ కార్యక్రమంలో రూరల్ తెలుగు యువత అధ్యక్షుడు గంగు లక్ష్మణ, రూరల్ నాయకులు పంతుల ప్రకాష్, గురుగు నరసింగరావు, మండల పార్టీ అధ్యక్షుడు గొండు వెంకట రమణ మూర్తి, ఎంపిటిసి అచ్చుత, గున్నయ్య,నెలంశెట్టి తమ్మయ్య, దుంగ ఆనంద్, ఈశ్వర్రావు, రామకృష్ణ, వినోద్, రమణాజీ, జి. అప్పలనాయుడు, జగదీశ్, కె. లక్ష్మణ. ఎం పి టి సీ %ఎశీతీఅబ% లక్ష్మణ, అప్పలరాజు, రమణయ్య, అప్పలనాయుడు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

అచ్చుతాపురం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్..జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలమేరకు, జిల్లా విద్యాశాఖ అధికారిణి వారి సూచనల మేరకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తిమ్మరాజుపేట పాఠశాలలో మాక్ పోలింగ్ అభ్యాసాన్ని విద్యార్థులచే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మారిశెట్టి వెంకట అప్పారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ప్రసాదించిందని ఓటు హక్కును వినియోగించేటప్పుడు ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిల్లలు ద్వారా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# అంకితభావంతో ఎన్నికల విధులు నిర్వహించండి

## జాయింట్ కలెక్టర్ భావన వశిస్ట్





**పాడేరు,ఏప్రిల్ 4,మేజర్ న్యూస్ :**సెక్టర్ అధికారులు అంకితభావంతో ఎన్నికల విధులను నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్ స్పష్టం చేసారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులకు, పోలింగ్ పార్టీలకు, రిటర్నింగ్ అధికారులకు, జిల్లా ఎన్నికల అధికారికి మధ్య సెక్టర్ అధికారులు వారధిగా విధులు నిర్వహించాలని అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు నియోజక వర్గం సెక్టర్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గురువారం మూడవ విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సెక్టర్ అధికారులకు పోలింగ్ కు వారం రోజులు ముందుగా ఎగ్జికూటివ్ మేజిస్ట్రేట్ అధికారులు వస్తాయని చెప్పారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతీ పోలింగ్ కేంద్రం, రూటులపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. మాక్ పోలింగ్ అదేవిధంగా పోలింగ్ ప్రక్రియ సకాలంలో నిర్వహించే విధంగా పోలింగ్ అధికారులను సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈనెల 8వ తేదీ నుండి పోలింగ్ అధికారులకు స్థానిక ఎపి ఆర్ గురుకుల కళాశాలలో ఎన్నికలు నిర్వహణ,పోలింగ్ ప్రక్రియపై శిక్షణ అందిస్తామన్నారు. పోలింగ్ అధికారుల శిక్షణకు సెక్టర్ అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని అన్నారు. సెక్టర్ అధికారులకు సరఫరా చేసిన హేండ్ బుక్కు్లు క్షుణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో చేయవలసిన పనులు, చేయకూడని పనులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మావతి, పాడేరు నియోజక వర్గం సెక్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చింతల వీధి ఆరోగ్య ఉపకేంద్రంలో ఎన్ క్యూ ఏ ఎస్ బృందం సందర్శన




**పాడేరు,ఏప్రిల్ 4:మేజర్‌న్యూస్ :**జాతీయ క్వాలిటీ ఇన్సూరెన్స్ హెల్త్ టీం పాడేరు మండలం, మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి చింతల విధి ఆరోగ్య ఉపకేంద్రం లో మినుములూరు వైద్యాధి కారిని డా ,, డాక్టర్ సాయిశ్రీ అధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ క్యూ ఏ ఎస్ బృందం సభ్యులు డాక్టర్ శ్రీధర్ సుబ్రహ్మణ్యం , డాక్టర్ సంతోష్ బాబు లు ... ఆరోగ్య ఉప కేంద్రం లో (మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్) ద్వారా సబ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవా కార్యక్రమాల గూర్చి ఆరతీయడం జరిగింది, క్షేత్రస్థాయిలో అందుతున్న ఆరోగ్య సేవలకు రికార్డుల్లో నమోదైన వివరాలకు పొంతన ఉందా లేదా అని పరిశీలించడం జరిగింది, క్షేత్రస్థాయిలో ఇంకా ఎటువంటి వైద్య ఆరోగ్య సేవలను ప్రజలకు సంపూర్ణంగా అందించవచ్చు? ఆరోగ్య సేవలు అందించడంలో ఎదురవుతున్న లోపాలను ఎలా సవరించుకోవాలి? వాటి పరిష్కార మార్గాలు కూడా చూపించడం జరిగింది, ఆ తరువాత స్థానిక ఏ ఎన్ ఎం , హెల్త్ అసిస్టెంట్స్ తో మాట్లాడుతూ... మాత శిశు ఆరోగ్య సేవలు-మలేరియా, డెంగ్యూ వ్యాధి తీవ్రత నివారిస్తున్న తీరు గురించి అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించడం జరిగింది. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆశా వర్కర్స్ తో మాట్లాడుతూ... గ్రామస్థాయిలో మీరు ఎటువంటి సేవలు అందిస్తున్నారని ప్రజలకు ఆ సేవలు ఎలా అందుతున్నాయి ? మీ సేవాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారా లేరా ? ఆశ కార్యకర్తలను ప్రశ్నించడం జరిగింది కార్యకర్తలు, సిబ్బంది ఇచ్చిన సమాధానం లతో సంతృప్తి చెందిన టీం డాక్టర్స్ మంచిగా ఆరోగ్య సేవలు అందిస్తున్నారని కితాబు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. చిన్న చిన్న పొరపాట్లను సవరించుకొని క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సేవలనుమెగుపరుచుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి మంచి ఆరోగ్య సేవలు అందించాలని టీం సభ్యులు సూచించారు.ఇక్కడ జరుగుతున్న ఆరోగ్య సేవల తీరతెన్నులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆరోగ్య ఉప కేంద్రానికి ప్రత్యేకంగా అభివృద్ధి నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని బృందం సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు ఏ ఎన్ ఎం కృష్ణవేణి,ఎం ఎల్ హెచ్ పి - సంధ్య, సుశీల, రాజులమ్మ, ఆశ వర్కర్లు, అంగన్వాడీ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి



**భీమునిపట్నం, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ :** ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ మాదాబత్తుల స్వాతి పాఠశాలలోని మొత్తం విద్యార్థులందరికీ ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందజేశారు. విద్యార్థులు తప్పనిసరిగా బలవర్ధకమైన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని పాలు , గుడ్లు తో పాటుగా పండ్లు ఆకుకూరలు, కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వేసవిలో ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు.అంతర్జాతీయ గని అవగాహన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన జరుపుకుంటారని యుద్ధ సమయంలో ఉపయోగించిన పేలుడు పదార్థాల ప్రభావాలను విశ్వవ్యాప్తంగా గుర్తించడానికి ఈ రోజును పాటిస్తారని ఈ రోజున యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ గని ప్రభావిత ప్రాంతాల్లో భద్రత గురించి అవగాహన పెంచడానికి సార్వత్రిక చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేసి అమలు చేయాలని సూచించిందని అంతర్జాతీయ సంస్థ సంఘర్షణ అనంతర ప్రాంతాల్లో నివసించే పౌరుల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి సభ్య దేశాల సహకారంతో పని చేస్తుందని మరియు మందుపాతరల భద్రత కోసం సురక్షితమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించమని సలహా ఇస్తుందని ప్రధానోపాధ్యాయుడు ప్రపంచ గనుల అవగాహన దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం సందర్భంగా మైన్ చర్యలలో సహాయం కోసం, భద్రత, ఆరోగ్యం, జీవితాలకు ల్యాండ్‌మైన్‌ల వల్ల కలిగే ముప్పు గురించి అవగాహన కల్పించడానికి, గనుల క్లియరింగ్ కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి నిర్వహించబడుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్ ,బుగత మల్లిక పాల్గొన్నారు

## భీమిలి లో చిన్నపిల్లల కోసం ఎస్ 3 ప్లే జోన్ ప్రారంభోత్సవం



**భీమునిపట్టణం, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ :** స్థానిక చిన్నబజార్ మార్కెట్ శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ గ్రౌండ్ ఫ్లోర్ నందు పెదబాబు అబ్బాయి సూర్య చిన్న పిల్లల కోసం ఎస్ 3 ప్లే జోన్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమం లో మణికంఠ స్వీట్ అధినేత ఆదిమూలం నాగరాజు,పి.రాము, గుగ్గిళ్ళ పార్వతీశం,ముత్యాల రావు, వెంపాడ శ్రీనివాసరెడ్డి, సాయిబాబా ఆలయ అర్చకులు మరియుకుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# టీడీపీ గూటికి చేరిన గూటూరు శ్రీను



**పాయకరావుపేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:**వైసిపి పార్టీ నుండి సస్పెండ్ అయిన సీనియర్ రాజకీయ నాయకుడు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు టిడిపి గూటికి చేరారు.ఈ సందర్భంగా గురువారం జగతా అప్పారావు కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సమక్షంలో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు,పాయకరావుపేట కూటమి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత పార్టీ కండువా కప్పి గూటూరు శ్రీనివాసరావును తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ గూటూరు రాకతో పాయకరావుపేటలో టిడిపి మరింత బలం పుంజుకుందని ఇక ఎన్నికల్లో తమకు తిరిగి లేదని అన్నారు.గూటూరు శ్రీను వెంట పాల్మన్ పేటకు చెందిన అశోక్ చక్రవర్తి,పలువురు ఎంపీటీసీలు వార్డు సభ్యులు,ఇంకా గూటూరి ఫాలోవర్స్ పెద్ద సంఖ్యలో టిడిపిలో చేరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,మజ్జూరి నారాయణరావు,పల్లా విలియం కేరి,మల్లపురెడ్డి రమాకుమారి,గిరిధర్,బోడపాటి శ్రీను,గొల్లపల్లి నాగు,జనసేన,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అచ్యుతాపురం మండలంలో వైసిపికి భారీ షాక్



**అచ్యుతాపురం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్**..ఎలమంచిలి నియోజవర్గంలో అచ్యుతాపురం మండలం ఎస్ ఇజెడ్ కాలనీ (దిబ్బ పాలెం గ్రామం ) నుండి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి చేతుల మీదుగా రాజాన విజయ్ కుమార్ (అచ్యుతాపురం మండల సచివాలయాల కన్వీనర్ మరియు దిబ్బపాలెం గ్రామ ఉపసర్పంచ్), రాజాన భాను ప్రకాష్ (మాజీ సర్పంచ్), అడిగర్ల దేవుడు (వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మరియు దిబ్బపాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు), లాలం జగదీష్ (సచివాలయ కన్వీనర్ మరియు 11వ వార్డు మెంబర్), గండి ప్రసాద్ (సచివాలయ కన్వీనర్), సీనియర్ నాయకులు లాలం వాసు, లాలం వెంకట్, రేఖ నాగేష్, రాజాన శివ, మడగల శివ, పంచదార్ల రమణ, లాలం వెంకటరమణ, రుత్తుల కొండలరావు, సియ్యాద్రి రాము వీరితోపాటు సుమారు 100 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ , అచ్యుతాపురం మండల అధ్యక్షులు జనపరెడ్డి నరసింగ రావు , లాలంకోడూరు మాజీ సర్పంచ్ లాలం సత్యప్రసాద్ , క్లస్టర్ ఇంచార్జ్ రాజాన నానాజీ దిబ్బపాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు లాలం రాజు, ఎమ్ టి సి నీరుకొండ నర్సింగరావు, క్లస్టర్ ఇంచార్జ్ యాంద్రా అప్పలనాయుడు, మాజీ ఎంపీటీసీ కసిరెడ్డి రమణ, నియోజవర్గ తెలుగు యువత నాయకులు కాళ్ళ రాజు, లాలం రామకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు లాలం శాంతి, యూనిట్ ఇంచార్జ్ లాలం సురేష్, రుత్తల రాము, లాలం వెంకట గణేష్, లాలం భాస్కరరావు, లాలం బాలమురళీకృష్ణ , లాలం తాతబాబు, లాలం శేఖర్, యాక తులసి, లాలం మధు, రుత్తల మాధవరావు,లాలం శాంతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## బృందావనంలో ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

**పాయకరావుపేట ఏప్రిల్ 4 మేజర్ న్యూస్:**పాయకరావుపేట పట్టణం లోని బృందావనం ఏరియాలో వైసిపి నాయకులు ధనిశెట్టి తులసి, సీనియర్ బీసీ నాయకుడు కేశనకుర్తి సత్తిబాబు, అంబటి చిన్ని,హరినాథ్ తదితరులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసీపీ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఈ సందర్భంగా వివరించారు.రాష్ట్ర అభివృద్ధి ఒక్క వైసిపి పార్టీతోనే సాధ్యమని ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా పాయకరావుపేట వైసిపి అభ్యర్థి కంబాల జోగులకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచార నిర్వహించారు.

17 సూర్య
శ్రీకాకుళం

# అధికార ప్రతిపక్ష పార్టీల పెన్షన్ల రాజకీయం

**- ఎత్తైన కొండలమీద నుండి రాలేక గిరిజనం ఇబ్బందులు**
**- మండుటెండలో నడవలేక నానా అవస్థలు**

**కొత్తూరు, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** శాసన సభ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికార ప్రతిపక్ష పార్టీ మధ్య పెన్షన్లు పంపిణీ పై చోటుచేసుకొన్న రాజకీయ పరిణామాలతో ఎత్తయిన మారుమూల కొండల నుండి రాలేక ఐదారు కిలోమీటర్లు మండుటెండ లో నడచి పెన్షన్ కోసం పడరాని పాట్లు పడుతూ సచివాలయం ఎదుట నిరీక్షణ పడుతున్న దుస్థితి నెలకొంది.గొట్టిపల్లి సచివాలయం పరిది లో గొట్టిపల్లి , అడ్డంగి పంచాయితీలు ఉన్నాయి. గొట్టిపల్లి సచివాలయం పరిధిలో 375 మందికి సామాజిక భద్రతా పెన్షన్లు అందజేయాల్సి ఉండగా ఇందులో అడ్డంగి పంచాయితీ లో 144మంది పెన్షన్ దారులు ఉన్నారు. రాష్టం నుండి వాలంటీర్లు పై వచ్చిన పిర్యాదులు పరిశీలించిన తర్వాత వాలంటీర్లు ద్వారా పెన్షన్లు పంపిణీ చేయరాదనీ ప్రత్యామ్నయ ఏర్పాట్లు ద్వారా పంపిణీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.ఐతే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయాల ద్వారా పెన్షన్లు పంపిణీ చేయాలని, నడవలేని వారి ఇండ్లకు వెళ్లి పెన్షన్లు అందజేయాలని ప్రభుత్వం ఆదేశించింది. తెలుగు దేశం దాని మిత్రపక్షాలు ఇండ్లకు వెళ్లి సామాజిక పెన్షన్లు అందజేయాలని డిమాండ్



చేశారు. ఈ పంపిణీ విషయం లో అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య మాటలు యుద్ధం కొనసాగింది. ఒక్క అడుగు ముందు కేసి పెన్షన్లు పంపిణీ దేశం పార్టీ అడ్డు కొంటుందని వైసీపీ నేతలు ప్రకటనలు గుప్పించడం తో వాటిని దేశం పార్టీ ఖండిస్తూ వచ్చింది. పెన్షన్లు పంపిణిలో ప్రజల సానుభూతి పొందాలని ఇరు పార్టీలు పొందాలని ప్రయత్నించగా పెన్షన్లు తీసుకొనే వృద్ధులు బలైపోయారు. గొట్టిపల్లి, అడ్డంగి, అల్తీ గిరిజన పంచాయితీలో గిరిజనులు సుమారు ఐదు కిలోమీటర్లు దూరం నడచి గిరిజన వృద్దులు పెన్షన్ తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అల్తీ, గొట్టిపల్లి, అడ్డంగి పంచాయితీల్లో సుమారు ముప్పై శివారు గిరిజన గ్రామాల పెన్షన్ దారులు పడిన ఇబ్బందులు వర్ణాతీతం.

# ధర్మానతోనే అభివృద్ధి సాధ్యం



**శ్రీకాకుళం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** మంత్రి ధర్మానతోనే అభివృద్ధి సాధ్యం అని రిటైర్డ్ ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ (ఎఫ్డీఓ) పుక్కళ్ల శాంతారావు అన్నారు. ధర్మాన నాయకత్వం, ప్రస్తుత అధికార పార్టీ విధానాలు నచ్చాయని, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ఆ రోజు వైఎస్సార్,ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి మంచి ప్రాధాన్యం ఇచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన సమక్షంలో ఆయన వైఎస్సార్సీపీ లో చేరారు. రానున్న కాలంలో కూడా ధర్మానలాంటి సమర్థ నాయకుల కారణంగానే జిల్లాకు మేలు జరగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వివాద రహితుడిగా,సమర్ధ నాయకుడిగా ఆయన నాలుగు దశాబ్దాలకు పైగా చేస్తున్న రాజకీయ ప్రయాణం తనకెంతో ఇష్టమని అన్నారు.ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఆయన మరోసారి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# శ్రీ జ్ఞానజ్యోతి 26వ వార్షికోత్సవ సంబరాలు



**నరసన్నపేట, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 26వ వార్షికోత్సవ సంబరాలు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రైమరీ విద్యార్థులు చే నిర్వ హించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తమ విద్యా సంస్థకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసిన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు బోర రామారావు, పాగోటి లక్ష్మీ, వెలమల భాస్కర రావు, తఠ్ర సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# ఉగాది ఉమ్మడి కుటుంబం సంబరాలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** వైవిధ్యమైన కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఉగాదికి మరో కార్యక్రమంతో వచ్చేస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్యఅతిథిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ ఉత్సవం ఫ్యామి లీ స్టార్తో ఉగాది ఉమ్మడి కుటుంబం, ఏప్రిల్ 07 ఆదివారం సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో నూతన సంవత్సరాది ఉగాది పండగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారన్నారు . జీ తెలుగు తారలతో కలిసి విజయ్ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుందని . డ్రామా జూనియర్స్ పిల్లలు విజయ్ దేవరకొండ కోసం ప్రత్యేకంగా చేసిన స్కిట్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుందన్నారు సరదాలతో సంబరంగా సాగే ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ నటించి తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ను ప్రదర్శించారన్నారు జీ తెలుగు నటీనటులు, ప్రముఖ సినీతారలతో సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో రాశి, కస్తూరి, సితార, నాగినీడు, ఇషా చావ్లా, దీప్తి మన్నె, అనిల్ వంటల పోటీలో పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమంలో ప్రముఖ కమెడియన్ అలీ సంభాషణలు నవ్వులు పంచుతాయని,ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకి ప్రేక్షకులని అలరిస్తున్న సూపర్ జోడి ఈవారం మృణాల్ ఠాకూర్ రాకతో జోడీలు మరింత జోష్ పెంచారన్నారు.

# సేవలలో రక్త సేవ వేరయా..

**- నిరంతర రక్త సేవలో**
**"శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్"**
**- రక్తదాతలకు పాదాభివందనాలు**
**- రెడ్ క్రాస్ మేనేజర్ బి. సతీష్, శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ సభ్యులు**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** సేవలలో రక్త సేవ వేరయా అని, నిరంతర సేవలలో శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ పాలుపంచుకోవడం మహానందంగా ఉందని, రక్త దాతలకు శిరస్సు వంచి మా పాదాభివందనాలతో నమస్కరిస్తున్నామని శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ బరాటం సంతోష్ గురుస్వామి శిష్య బృందం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత బరాటం సంతోష్ మాట్లాడుతూ ఎన్ని సేవలున్నా, రక్త సేవకు మించిన సేవ లేదని, పది మంది ప్రాణాలు కాపాడటం మానవునిగా ఆ భగవంతుడు మనకిచ్చిన అవకాశమని, ప్రాణాలు కాపాడటంలో ఉన్న ఆనందం ఇంకెందులోని లేదని అన్నారు. నిత్యం ఏదో ఒక సేవలో నిమగ్నమవ్వటం అలవాటు చేసుకున్నామని, మానవ సేవయే మాధవ సేవ అని, ఈ ప్రపంచంలో ఒక వైద్యుడు మాత్రమే ప్రాణాలు కాపాడతారని, అలాంటిది మన రక్త దానంతో ఎంతో మంది ప్రాణాలు కాపాడటంతో వైద్యునితో సమానమని తెలిపారు. ఈ రోజు అత్యవసర పరిస్థితులలో బగ్గుసరోజిని వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆర్. సత్యవతి అనే మహిళకు అత్యవసర పరిస్థితులలో సింగల్ డోనర్ ప్లేటిలెట్స్ అవసరం కాగా, ఎమెర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ద్వారా విషయం తెలుసుకున్న శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ ఉపాధ్యక్షులు పాలకొండ ప్రశాంత్ వెంటనే స్పందించి తన సోదరుడు, ట్రస్ట్ సభ్యులు పాలకొండ సురేంద్రతో ఏభై వేల ప్లేటిలెట్స్ ను



అందించి ప్రాణాలు నిలిపారు. అలాగే సాధన వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఎస్వంత్ కుమార్ కు శ్రీ ధర్మ శాస్త్ర ట్రస్ట్ సభ్యులు జానకిరామ్ తన బి పాజిటివ్ ఏభై వేల ప్లేటిలెట్స్ ను అందించి ప్రాణాలు నిలిపారు. అనంతరం రెడ్ క్రాస్ అడ్మిన్ ఆఫీసర్ బి. సతీష్ మాట్లాడుతూ శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు, పాలకొండ ప్రశాంత్ మాట్లాడుతూ ఎటువంటి సేవలకైనా శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ ముందుంటుందని, ఆపదలో ఉండే వారిని ఆదుకోవటమే ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని, వివరాలకు నేరుగా మమ్మల్ని సంప్రదించవచ్చన్నారు. అలాగే ఎమెర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ద్వారా నంది ఉమా శంకర్ చేస్తున్నసేవలను అభినందిస్తూ సేవలు కొనసాగాలని ఆకాంశించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ , పొట్నూరు ప్రతాప్, రెడ్ క్రాస్ ప్రతినిధులు గుణాకర్, అనంతపల్లి నర్సింగరావు, జగదీశ్, ఆర్. వెంకటేష్, అయేషా బేగం, ఐ టెక్నీషియన్ సుజాత, సురేష్, పవన్, కోమలి, శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ సభ్యులు, రక్త గ్రహీత కుటుంబీకులు, రక్త దాతలు పాల్గొన్నారు.

# దున్నూరు వైసిపి మాజీ వైస్ సర్పంచ్ టిడిపిలో చేరిక

**పలాస, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** మందస మండలం లోహరిబంద పంచాయితీ గొల్లల పాలెం లో 50 మంది వైసిపి కార్యకర్తలు ఈరోజు ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీష ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది వారిని కండువా కప్పి సాదరంగా గౌతు శిరీష ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు వైఎస్సార్సీపీ వైస్ సర్పంచ్ తెప్పల పోలయ్య, ముడిమించి పూర్ణయ్య, నర్తు రామారావు, ముడిమించి మధుబాబు, నర్తు రామారావు (దండాసి), మేట్టూరు భాస్కరరావు, పిట్ట భాస్కర్ రావు, నర్తు దివాకర్ (నాయుడు) నర్తు రూపవతి, నర్తు కృష్ణారావు, ముడిమించి ధనలక్ష్మి, దాసరి సోమేశ్వరరావు, దాసరి వల్లభ రావు, దున్నూరు పంచాయతీ మొగిలిపాడు గ్రామం నుండి దున్న మేఘనాథం, తెప్పల అప్పలస్వామి, నూకల గంగయ్య. ఈ కార్యక్రమంలో దాసరి తాతారావు, మామిడి తాతారావు, అందాల రామారావు, లబ్బ రుద్రయ్య, ముడిమించి నవీన్, జి. కే నాయుడు, నర్తు జనకిరావు, కుప్పిలి వెంకట్రావు, భావన దుర్యోధన, రట్టి



లింగరాజు, తమరియా భాస్కర్, తిమ్మల హరికృష్ణ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించండి విద్యార్థులకు అవగాహన సదస్సు

పర్యావరణాన్ని రక్షించే బాధ్యత అందరికీ ఉందని ఏపీ ఎన్ జి సి సమస్త ఆధ్వర్యంలో మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై అవగాహన సదస్సు మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అంతమంది పర్యావరణాన్ని రక్షించాలని ప్రతి ఒక్కరు తన ఇంటి ముందు ఒక చెట్టును నాటితే కాలుష్యం తగ్గుతుందని దీనివలన చెట్లు కార్బన్డయాక్సైడ్ తీసుకొని మనకు చెట్లు ఆక్సిజన్ అందజేస్తావని అన్నారు మనము ఆరోగ్యముగా ఉండవచ్చునని తెలిపారు ఈ సందర్భముగా పర్యావరణ పరిరక్షణ అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు విజేతలు శ్రీధర్ శృతి కరిష్మా రాజ్యలక్ష్మి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గంగరాజు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం వెంకట్రావు స్కూల్ చైర్మన్




అశోకు పిల్లలు తల్లిదండ్రులు హాజరయ్యారు అనంతరము మామిడిపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ అంశంపై విద్యార్థులు పురవీధులలో ర్యాలీ నిర్వహించారు.

## 30 లీటర్ల నాటు సారాతో వ్యక్తి అరెస్ట్



**పాచిపెంట, ఏప్రిల్ 4, మేజర్న్యూస్:** 30 లీటర్ల నాటు సారా తో పాచిపెంట గ్రామానికి చెందిన చోడుగిం జల చిన్నారావు అనే వ్యక్తి నాటు సార తరలిస్తుండగా బుధవారం పట్టుబడినట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు. కేసు నమోదు చేసి గురువారం కోర్టుకి తరలించినట్లు ఎస్ఐ నారాయణరావు తెలిపారు. ఈ దాడిలో ఏ ఎస్ ఐ ముసలియ్య తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### ఏఈ బొంతాడ శంకరరావు వెల్లడి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 4, మేజర్న్యూస్:** పార్వతీపురం నుండి గరుగుబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కు సరఫరా అవుతున్న 33 కెవి లైన్ పరిధిలోని చెట్లు కొమ్మలు తొలగించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ బొంత శంకర్రావు వెల్లడిం చారు. ఈమేరకు ఉదయం ఏడు నుంచి నాలుగు గంటలవరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో విని యోగదారులు ఈవిషయమును గమనించాలని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బొంతాడ శంకరరావు తెలిపారు.

# ఘనంగా శ్రీఅనగా దేవిసహిత జైగురుదత్త హెూమములు

### - శ్రీశిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేకపూజలు
### - భక్తులకు అన్నసమారాధన కార్యక్రమము

**గరుగుబిల్లి, ఏప్రిల్ 4, మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీశిరిడి సాయిబాబా ఆలయంలో గురువారము శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమములు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ, కాకడ హారతి, తదితర పూజ కార్యక్ర మాలు జరిగాయి. అదేవిధంగా శ్రీశిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅన గాదేవి సహిత జైగురుదత్త హెూమ ములను నిర్వహించారు. అదే విధముగా ఈహెూమములు చేయించుకోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరు తాయని తెలిపారు. ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీనివాసరా వు శ్రీఅనగా దేవిసహిత జైగురుదత్త హెూమములను నిర్వహించడం



జరిగిందని కమిటీ సభ్యులు తెలి పారు. ఈహెూమంలు కార్యక్రమంలో వీరఘట్టం, అంబాడ, బాసూరు, కొప్పరకొత్తవలస , కళ్ళికోట, నడిమికెల్ల, తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని హెూమములు జరిపించుకున్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్షవస్త్ర ములను కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసా దములను అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

### జిల్లా రెవెన్యూ అధికారి కేశవనాయుడు

**గరుగుబిల్లి, ఏప్రిల్ 4, మేజర్న్యూస్:** హార్టికల్చర్ యూనివర్సిటీలో సార్వ త్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్లు లెక్కింపు జరగనున్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని పార్వతీపు రం మన్యం జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవనాయుడు అన్నారు. ఈ మేర కు నాలుగు నియోజకవర్గాల నుంచి వచ్చే వాహనాలు నిలుపుదల చేసేం దుకు సమీపంలో ఉన్న శ్రీలక్ష్మీ బాలాజీ ఆయిల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన స్థలమును తాత్కాలికంగా పార్కింగ్ ఏర్పాటు నిమిత్తం గురువారం అధికారులు , శ్రీ లక్ష్మీ బాలాజీ ఆయిల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో భాగముగా ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద కల్పించ వలసిన వసతులు పక్కాగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. అదేవిధంగా కురుపా%శీ%, పార్వతీపురం ,పాలకొండ, సాలూరు



నియోజకవర్గం నియోజకవర్గంతో పాటు అరుకు పార్లమెం టుకు సంబంధించి హార్టికల్చర్ యూని వర్సిటీలో ఓట్లు లెక్కింపు జరుగుతుందన్నారు. ఈపరిశీలనలో పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు కురుపాం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వి వెంకటరమణ, మండల ఉపతహ సిల్దార్ పెళ్లూరి సత్యలక్ష్మికుమార్ మండల సర్వేయర్ బంకపల్లి శ్రీని వాసరావు తదితరులు పాల్గొ న్నారు.

# సూర్య పార్వతీపురం

# నీటికుంటలు పరిశీలన



**మక్కువ, ఏప్రిల్ 4, మేజర్న్యూస్:** మండలంలోని కొయ్యానపేట గ్రామంలోని రెడ్డి గౌరమ్మ అనే రైతు పొలంలోని ఏర్పాటు చేసిన నీటికుంటలను (ఫారం ఫౌండ్లు) సీఆర్డీ సాంకేతిక నిపుణులు పి జానకిరావు గురువారం పరిశీంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాలు, ఉద్యాన తోటల్లో నీటికుంటలు, (ఫారం పాండ్)ల ఏర్పాటుతో భూగర్భ జలాలు పెరుగుతాయని, తద్వారా రైతులకు మేలు చేకూరుతుందన్నారు. రైతులకు వాటి ఆవశ్యకతను గూర్చి వివరించడం జరిగింధన్నారు. వేసవిలో పశువుల దాహర్తితో పాటు, వర్షపు నీటిని నిలువ చేసి, ఆపై భూగర్భ జలాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీహరి, ఏపీఓ శంబంగి ఈశ్వరమ్మ, జేఈ టి వెంకటలక్ష్మీ, సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గున్నారు.

## ఏకలవ్య ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**మక్కువ, ఏప్రిల్ 4, మేజర్న్యూస్:** మండలంలోని అనసభద్ర గ్రామ సమీపంలోని ఏకలవ్య పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి ఎర్రునాయుడు గురువా రం ఒక ప్రకటనలో తెలిపేరు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీలోగా విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆరవ తరగతి ప్రవేశాలకు విద్యార్థుల నుంచి ఆఫ్లైన్లో దరఖాస్తులు స్వీకరించడం లేదన్నారు. పూర్తి వివరాలకు ఏకలవ్య పాఠశాలలోని సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

### మండలంలో 80 శాతం
# పింఛన్ పంపిణీ పూర్తి
### -ఎంపీడీవో లక్ష్మీకాంత్



**పాచిపెంట, ఏప్రిల్ 4, మేజర్న్యూస్:** మండలంలోని సామాజిక పింఛన్ల పంపిణీ సుమా రు 80 శాతం పూర్తి అయినట్లు ఎంపీడీవో లక్ష్మి కాంత్ గురువా రం ప్రకటనలో తెలియజేశారు. పింఛన్ పంపిణీకి వాలంటీ ర్లను మినహాయిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో నాలుగు రోజులుగా పింఛన్ అందక పింఛన్ దారులు తమ పింఛన్ ఎక్కడికి వెళ్లి తీసుకోవాలో ఎవరిని అడగాలో తెలియక ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ఉదయం 7 గంటల నుంచి ప్రతి గడపగడపకు వెళ్లి పింఛన్ అందించడం జరిగిందని, పింఛన్ అందునటువంటి పింఛన్ దారులు ఆందోళన పడవలసిన అవసరం లేదని, ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందించడం జరుగుతుందని ఎంపీడీవో తెలియజేశారు. ఎంపీడీవో పి లక్ష్మీకాంత్ పింఛను లబ్ధిదారుల వద్దకు స్వయంగా వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది.

## నూకాంబిక సన్నిధిలో కొణతాల ప్రచార రథం ప్రారంభం



అనకాపల్లి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: అనకాపల్లిలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ ప్రచారం ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో నూతన ప్రచార రథాన్ని సిద్ధం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా తయారు చేసిన ప్రచార రథాన్ని అనకాపల్లి ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి సన్నిధిలో గురువారం ఆలయ పండితుల వేద మంత్రోచ్ఛారణలతో నూతన ప్రచార రథాన్ని ప్రారంభించారు. మొదటిగా ఆర్యవైశ్యులతో ప్రారంభించుకోవటం శుభపరిణామంగా భావించి ఇమ్మడిశెట్టి నాగుబాబు పద్మజ దంపతులతో పూజా కార్యక్రమాలు నిర్వహించి జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. అనంతరం కొణతాల రామకృష్ణతో జనసేన నాయకులు శ్రీరామదాసు గోవింద, తాడి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, బొడ్డేడ జోగినాయుడు, కొణతాల సంతోష అప్పారావు నాయుడు, ప్రచార రథం పైకి ఎక్కి అభివాదం చేస్తూ పట్టణ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

**- అనకాపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్.**
**విజయరామరాజుపేటలో గడపగడపకు కార్యక్రమంలో విశేష స్పందన.**
**ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టిన విజయరామరాజుపేట ప్రజలు.**



అనకాపల్లి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: అనకాపల్లి విజయ రామరాజుపేట ప్రాంతంలో వైసిపి అభ్యర్థి మలసాల భరత్ కుమార్ గురువారం విస్తృతంగా పర్యటించారు. అనకాపల్లి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుకు భరత్ కుమార్ పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. నర్సింగరావుపేట ప్రాంతంలో గడపగడపకు కలియతిరిగారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఎన్నికల ప్రచారంలో ఈ ప్రాంత ప్రజలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూవైసిపి సంక్షేమ పథకాలే తమ విజయానికి బాట వెస్తాయని,ఎక్కడ చూసినా ఫ్యాను గాలి వీస్తుందన్నారు. అనకాపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం అన్నారు. జగనన్న పాలనలో ప్రజల కుటుంబాలకు మంచి జరిగిందని మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చూసేందుకు అనకాపల్లి ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలను అఖండ మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత ప్రజలదేనన్నారు. గడప గడపకు ప్రచారంలో భాగంగా నాయకులు, చిరు వ్యాపారస్తులను కలిసి వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి నాయకుల ప్రచారాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి పలక రవి, అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామ రాజు, జాజుల రమేష్, దొడ్డి శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పలక యశోద, వైయస్సార్ కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి గైపూడి రాము తదితరులు పాల్గొన్నారు

## 74 వ వార్డులో ఘనంగా స్వర్ణ నూకాంబిక ఉత్సవాలు ప్రారంభం



గాజువాక,ఏప్రిల్ 4 మేజర్ న్యూస్కొత్త అమావాస్య పండగను పురస్కరించుకుని జి. వి. ఎమ్. సి 74 వ వార్డు దయాళ్ నగర్ క్వారీ రోడ్డులో వెలసిన శ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మవారి పండగ మహొత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి అమ్మవారినీ దర్శించుకొని అమ్మవారి ఘటాల ఊరేగింపులో పాల్గొని ఘటాలాను మాడ వీధులలో ఊరేగించారు. అమ్మవారి పండగ మహొత్సవాలు ఈ నెల 8 వ తేదీ వరకు జరుగుతాయని, ఐదు రోజుల పాటు అమ్మవారి ఘటాలు దయాళ్ నగర్ వీధులలో ఊరేగింపు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఘటాలను పురవీధుల్లో ఊరేగించారు . అనంతరం వంశి రెడ్డి మాట్లాడుతూ శ్రీ స్వర్ణ నూకాంబిక 74 వ వార్డు ప్రజలందరూకు గాజువాక నియోజవర్గం ప్రజలం దరూకు ఆ తల్లి దీవెనలు ఉండాలని పిల్ల పాపలతో సుఖసంతోషాలతో ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ప్రతి సంవత్సరము అమ్మవారికి పాలభిషేకాలు పసుపు కుంకుమ అభిషేకాలు హొమాలు ప్రతి సంవత్సరము సుమారు 5000 మందికి అన్న సమారాధనలు పెడుతున్నారని తెలిపారు. గ్రామ కమిటీ, స్వర్ణ నూకాంబిక ఆలయ కమిటీ సభ్యులకు నా పూర్తి సహాయ సకారాలు ఎల్లప్పుడూ ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఎన్ వై నాయుడు, డాబీ ఎస్ రాజారావు,సికు రమణ, గౌరుసురామలక్ష్మి,కె దుర్గా రావు,రెడ్డి కృష్ణ, పీ వి ఏం నాయుడు తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ మద్దతు కోరిన కొణతాల

అనకాపల్లి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణంలో స్తానిక న్యాయస్థానాల సముదాయం( కోర్టు కాంప్లెక్స్) లో గురువారం అనకాపల్లి బార్ అసోసియేషన్ సభ్యులతో మాజీ మంత్రి, ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, సీఎమ్ రిత్విక్ సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణను, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి సీఎమ్ రమేష్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ పై రిటర్నింగ్ అధికారి అవగాహన సమావేశం



నర్సీపట్నం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో గురువారం పోస్టల్ బ్యాలెట్ టీమ్ తో నర్సీపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మరియు ఆర్డీవో హెచ్ వి జయరాం అవగాహన సమావేశం నిర్వహించారు. టీం సభ్యులకు పోస్టల్ బ్యాలెట్ పై ఉన్న అపోహలను, సందేహాలను ఆయన అడిగి తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం పోస్టల్ బ్యాలెట్ పై తీసుకొచ్చిన ప్రత్యేక నిబంధనలను ఆయన వివరించారు. 85 సంవత్సరాలు నిండిన స్త్రీ పురుష ఓటర్లకు పోలింగ్ బూత్ కు రావాల్సిన అవసరం లేదని, వారికి ఇంటి వద్ద హొమ్ ఓటింగ్ సౌకర్యాన్ని ప్రభుత్వం కలిగించింద న్నారు. వికలాంగులకు 40 శాతం పైబడి పోలింగ్ బూత్ కు రాలేని పరిస్థితుల్లో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకునే వారికి కూడా ఈ సౌకర్యం కల్పించిందన్నారు. అటువంటివారిని బి ఎల్ ఓ ల ద్వారా నిబంధనలకు లోబడి గుర్తించి ఫారం 12 డి ద్వారా అనుమతి తీసుకోవాలన్నారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ గురించి వివరిస్తూ, గతంలో పోస్ట్ ఆఫీస్ ద్వారా పోస్టల్ బ్యాలెట్లు అందించే వారిని, ఇప్పుడు ఆ పద్ధతిని పూర్తిగా మార్చి పోలింగ్ తేదీకి ముందే రెండోసారి శిక్షణా సమ యంలో ప్రత్యేక కౌంటర్ సౌకర్యం కల్పించి, ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారన్నారు. ఈ సమావేశంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీం సభ్యులు పాల్గొన్నారు

## బీజేపీలోకి పరుచూరి భాస్కరరావు.

అనకాపల్లి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: సీనియర్ నాయకులు పరుచూరి భాస్కరరావు గురువారం ఎన్డీయే కూటమి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సి.యం.రమేష్ సమక్షంలో బీజేపీలో చేరారు. పరుచూరి ఆధ్వర్యంలో పెద్దయెత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలను సి.యం.రమేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అవంతి సమక్షంలో గొట్టిపల్లి టిడిపి యంపిటిసి తో పాటు ఆయన వర్గం వైసిపిలో చేరిక



భీమునిపట్నం, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వివక్ష చూపని పాలన కు భీమిలి లో నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారం చేసే అవినీతి లేని అవంతి శ్రీనివాసరావు పాలన నచ్చి ఆనందపురం మండలం గొట్టిపల్లి పంచాయతీ యంపిటిసి దొంతల కనకరాజు ఆయన అనుచరులు అవంతి శ్రీనివాసరావు గారి సమక్షంలో వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది.ఆయన చేరికను అవంతి శ్రీనివాసరావు స్వాగతించగా మండలం వైసిపి శ్రేణులు బలపరచడం జరిగింది.చేరికపై దొంతల కనకరాజు మాట్లాడుతూ మొదటినుంచి మాది కాంగ్రేస్ పార్టీ నేపద్యం రాష్ట్రం విడిపోయాక జగన్మోహన్ రెడ్డి పై కక్షపూరితంగా లేనిపోని అక్రమ కేసుల్లో ఇరికించి ఆయనతో పాటు కుటుంబం ని పలు ఇబ్బందులు కు గురి చేయడం తో ఆయన వైసిపి పార్టీ స్థాపించడం తో మేమంతా కాంగ్రేస్ పార్టీ ని వీడి వైసిపి పార్టీ లో చేరి పార్టీ బలోపేతం కి కృషి చేయడం జరిగింది.పంచాయితో లో చిన్న చిన్న మనస్పర్థలు వలన మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో టిడిపి యంపిటిసి గా పోటీ చేయడం జరిగింది.ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో భీమిలి లో గంటా శ్రీనివాసరావు టిడిపి తరుపున పోటీ చేస్తుండంతో ఆయన నియోజకవర్గం లో ప్రజలు కు గాని సమస్యలు పరిష్కారం కు గాని ఏనాడు మొఖం చూపే దాఖలాలు లేని పరిస్థితి అంతేకాక ఆయన పాలన అంతా కబ్జాలు మయం ఆయన పాలనలో టిడిపి నాయకులు కార్యకర్తలు మాత్రమే బాగుపడతారు ప్రజలు బ్రతుకులు చితికిపోయే పరిస్థితి నెలకొంటుంది అటు వంటి నాయకుడు తో నడవడం ఇష్టం లేక ఏ నియోజకవర్గం లో నిలబడినా నిరంతరం ప్రజలు మద్యకు వెళ్ళి వారి బాగోగులు చూసి సమస్యలు పరిష్కారం చేయడమే కాక అందరిని ఆప్యాయంగా పలకరించి,మచ్చుకైనా అవినీతి అనేది లేని అవంతి శ్రీనివాసరావు వెంట నడవాలని నేనే నాతో పాటు నా అనుచరులు ఆయన సమక్షంలో గురువారం వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది.మే 13న జరగబోయే శాశనసభ ఎన్నికల్లో పంచాయతీ నాయకులు మేమంతా కలిసికట్టుగా పని చేసి అవంతి గారిని గెలిపించి జగన్ మోహన్ రెడ్డి గారి కి బహుమతిగా అందిస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండలం వైసిపి పార్టీ అధ్యక్షులు బంక సత్యం, మణి శంకర్ నాయుడు, మజ్జి వెంకట్రావు, గండి గుండం శ్రీను, పాండ్రంగి శ్రీను, గంటా జగదీశ్వర్రావు, గంటా రాజు, గంటా అప్పలరాజు, పిన్నింటి రమణ, తాడివాడ అప్పలస్వామి, బంటుబల్లి బంగారు నాయుడు, బంటుబల్లి సూరప్పుడు, కోరాడ శ్రీను, తాడివాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చెయ్యనివ్వం : పల్లా శ్రీనివాస్



గాజువాక,ఏప్రిల్ 4మేజర్ న్యూస్:విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ కానివ్వమని టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు.గురువారం గాజువాకలో కూటమి నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనకాపల్లిలో సొంతపార్టీ నేతలే అమర్నాథ్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తే ఎక్కడ స్థానం లేక గాజువాకకు వచ్చిన అమర్నాథ్ తాను స్థానికున్ని అని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. అనకాపల్లిలో చెల్లుబాటు కాని అమర్నాథ్ గాజువాకలో ఎలా చెల్లుబాటు అవుతాడంటూ నిలదీశారు. ఎవరు అభివృద్ధి చేస్తారో గాజువాక ఓటర్లు కు అన్ని విషయాలు తెలుసునన్నారు. ఇక్కడ కష్టించి పనిచేసేవారికే ఓటు వేస్తారు కాని నియోజకవర్గాలు మార్చేవారికి కాదన్నారు. విసన్నభూ కుంభకోణంలో పోగేసిన డబ్బుతో అమాత్య పదవికి అర్హత సంపాదించిన మంత్రి ప్రజామోదం ఉంటే అనకాపల్లిలో తిరిగి ఎందుకు పోటీ చేయలేదని ప్రశ్నించారు. పరిశ్రమల మంత్రిగా అమర్నాథ జిల్లాకు ఒక్క కొత్తపరిశ్రమను కూడా తెలకపోయారన్నారు. గంగవరం పోర్టు ప్రవేటీకరణ చేస్తే అమాత్యునిగా అమర్నాథ్ అడ్డుకోక పోవడం ఇక్కడి నిర్వాసితులకు, స్థానికులకు చేసిన ఘోర అన్యాయమన్నారు. ప్రధాని వాజ్ పాయ్ హయాంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేసినప్పుడు ఆనాటి ప్రధాని వాజ్ పాయ్ తో మాట్లాడి ప్రవేటీకరణ నుంచి కాపాడిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,తెలుగుదేశం పార్టీదేనన్నారు. పరిశ్రమల మంత్రిగా ఉక్కుకు సొంతగనులు కేటాయించ లేని అమర్నాథ్ ఉక్కును కాపాడతాననడం అబద్దాలకు అమర్ నాథ్ బ్రాండ్ అంబాసిడర్ను చేస్తుందన్నారు. అబద్దాలతో అనకాపల్లిని దోచేసి మోహం చెల్లక గాజువాక వచ్చి ఇక్కడ కొత్త అబద్దాలకు తెరతీస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీతోనే గాజువాకలో పూర్వ వైభవం వస్తుందన్నారు. పారిశ్రామిక ప్రగతి, యువతకు ఉపాధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. కూటమి అభ్యర్థిగా తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి తెలుగుదేశం పార్టీ గెలుపునకు సహకరించాలని పల్లా శ్రీనివాస్ అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోన తాతారావు, 64 వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్ , జనసేన నాయకులు గంధం వెంకట్రావు,టిడిపి నాయకులు నల్లూరి సూర్యనారాయణ, గోమాడ వాసు, పల్లా శ్రీనివాస్, ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సిఎమ్ రమేష్ కి ఎమ్మార్పీఎస్ మద్దతు.



అనకాపల్లి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్డీయే కూటమి అభ్యర్థి సి.యం.రమేష్ ని కలసి వారి మద్దతును గురువారం తెలియజేసారు. కమలం గుర్తును ప్రతి గడపకూ చేర్చే బాధ్యత తీసుకుంటామని, కూటమి అఖండ విజయానికి కృషి చేస్తామని వారంతా తెలిపారు. అందుకు వారికి సి.యం.రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

# మామిడిపల్లిలో ఉమ్మడి కూటమి అభ్యర్థి పైలా ఎన్నికల ప్రచారం



దేవరాపల్లి, ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ : టిడిపి,జనసేన,బీజేపీ పార్టీల మాడుగుల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పైలా ప్రసాదరావు మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మామిడిపల్లిలో ప్రజాగళం ప్రచారం కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. పైలా టిడిపి శ్రేణులతో కలిసి బాబు ష్యురిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు . మహిళలు హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పైలా గ్రామస్తులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతో మాత్రమే మాడుగుల నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్టానికి చంద్రబాబు సీఎం అయితే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ప్రగతి బాట పట్టించి.మాడుగులను ముందుకు నడిపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శరకాన సూర్యనారాయణ,మాజీ జడ్పిటిసి పోతల పాత్రు నాయుడు, మాజీ టిడిపి అధ్యక్షులు బండారు రామారావు, క్లస్టర్ ఇంచార్జ్ గుల్లిపల్లి అర్జున్ రావు, ఎంపీటీసీ రెడ్డి బలరాం, రెడ్డి శ్రీను,కడిమి నాగేశ్వరావు,గాలి రవికుమార్,జనసేన పార్టీ మాడుగుల ఇన్చార్జి రాయిపురెడ్డి కృష్ణ, కుంచ అంజిబాబు, యాళ్ల ప్రసాదు, స్థానిక టిడిపి నాయకులు పోతల రాజు నాయుడు, నక్కెల్ల వెంకట్రావు లెక్కల సత్యనారాయణ, కర్రి నాయుడు, కిల్లి గోవింద,పోతల నాయుడు నౌడు అప్పల నాయుడు,నౌడు గణేష్ పోతల కాసుబాబు, పూడి నాయుడు, నక్కెల్ల అప్పలనాయుడు, నాలం శ్రీనివాస్ (పాడేరు), గట్రెడ్డి కొండలరావు, తేడా చిన్నారావు,పి.జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరనున్న సీనియర్ రాజకీయ నాయకుడు ఎర్రపాత్రుడు



## ఇంటికి వెళ్లి ఆహ్వానించిన ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు

నర్సీపట్నం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ : నర్సీపట్నం నియోజకవర్గంలో రాజకీయాలలో కింగ్ మేకర్ గా పేరుగాంచిన ఒకప్పటి కమ్యూనిస్టు యోధుడు రుత్తల ఎర్రాపాత్రుడు వైసిపి గూటికి చేరనున్నారు. అనేక సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న ఎర్రాపాత్రుడు ప్రస్తుతం టిడిపిలో ఉన్నా, గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి పార్టీ కార్యక్రమాలలో ఆయన పాలు పంచుకోవడం లేదు. బుధవారం నర్సీపట్నంలో వైసిపి నాయకులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సమావేశం అనంతరం మాకవరపాలెం లోని ఎర్రాపాత్రుడు ఇంటికి ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసి పాత్రుడు, ఓ బి సి సంఘం అధ్యక్షుడు పోతల ప్రసాద్ నాయుడు, స్థానిక నాయకులు, మాకవరపాలెం మండల నాయకులతో కలసి వెళ్లి ఆయనను వైయస్ఆర్సీపీ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఈ విషయంపై ఎర్రాపాత్రుడు సుముఖత వ్యక్తం చేశారు. ఈనెల 6 లేదా 7న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో ఆయన పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయి. ఎర్రాపాత్రుడుకు నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ ఓటు బ్యాంకు ఉంది. ఆయన గతంలో వైయస్సార్ పార్టీలో చేరి, 2019 ఎన్నికల ముందు టిడిపి పార్టీలో చేరారు. తిరిగి ఆయన వైయస్సార్ పార్టీలో చేరుతుండడంతో నియోజకవర్గంలో పార్టీకి మరింత బలం చేకూరిందని చెప్పాలి.

# జిల్లా వైద్యాలయానికి నెబులైజర్ డొనేట్ చేసిన కనిశెట్టి సురేష్ బాబు.



అనకాపల్లి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా ఎన్టిఅర్ వైద్యాలయానికి నెబులైజర్ ను గురువారం జై భారత్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ కనిశెట్టి సురేష్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేడీ ఫౌండేషన్, జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి వి లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా జేడీ ఫౌండేషన్ తరుపున ఎన్టీఆర్ జిల్లా వైద్యాలయం ఆర్.ఎమ్.ఓ డాక్టర్ లక్ష్మణ్ శ్రీనివాస్, ఫిజీషియన్ అశోక్, డ్యూటీ డాక్టర్ నాయుడులకు అందజేసామన్నారు. ఆస్తమా, ఊపిరితిత్తుల బాధితులకు ఉపసమనం కల్పించేందుకు ఆవిరిని పట్టే నెబులైజర్ ఉపయుక్తంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు, పలువురు సిస్టర్లు పాల్గున్నారు

# ఫ్యామిలీ స్టార్తో ఉగాది ఉమ్మడి కుటుంబం

విశాఖపట్నం, ఏప్రిల్ 04, మేజర్ న్యూస్,: వైవిధ్యమైన కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఉగాదికి మరో కార్యక్రమంతో వచ్చేస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ ముఖ్యఅతిథిగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ ఉత్సవం ఫ్యామిలీ స్టార్తో ఉగాది ఉమ్మడి కుటుంబం, ఏప్రిల్ 07 ఆదివారం సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో నూతన సంవత్సరాది ఉగాది పండగని జీ తెలుగు నటీనటులందరూ ఘనంగా జరుపుకున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారన్నారు . జీ తెలుగు తారలతో కలిసి విజయ్ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుందని . డ్రామా జూనియర్స్ పిల్లలు విజయ్ దేవరకొండ కోసం ప్రత్యేకంగా చేసిన స్కిట్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుందన్నారు సరదాలతో సంబరంగా సాగే ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ నటించి తాజా చిత్రం ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ను ప్రదర్శించారన్నారు జీ తెలుగు నటీనటులు, ప్రముఖ సినీతారలతో సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో రాశి, కస్తూరి, సితార, నాగినీడు, ఇషా చావ్లా, దీప్తి మన్నె, అనిల్ వంటల పోటీలో పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమంలో ప్రముఖ కమెడియన్ అలీ సంభాషణలు నవ్వులు పంచుతాయని,ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకి ప్రేక్షకులని అలరిస్తున్న సూపర్ జోడి ఈవారం మృణాల్ ఠాకూర్ రాకతో జోడీలు మరింత జోష్ పెంచారన్నారు

# బాగా చదివి ఉత్తమ స్థాయికి ఎదగాలి



## బాల సదన్ బాలికలతో కలెక్టర్ విజయ సునీత

పాడేరు, ఏప్రిల్ 04:- బాల సదన్ లో ఆశ్రయం పొందుతున్న బాలికలందరూ చదువులో బాగా రాణించి ఉత్తమ స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆకాంక్షించారు. గురువారం స్థానిక తలారిసింగి దరి బాల సదన్ సందర్శించిన కలెక్టర్ బాలికలతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా బాలికలకు పలు ప్రశ్నలు వేసి సమాదాలు రప్పించారు. వారితో ఆటలు ఆడించి, పాటలు పాడించి వారితో ఆత్మీయంగా గడిపి వారిలో నూతన ఉత్తేజాన్ని, ఉల్లాసాన్ని నింపారు. బాలికలను భూమి మీద ఉన్న నక్షత్రాలుగా, వెల్లివిరిసిన ఇంద్రదనుస్సుగా, అందమైన ఎగరలేని సీతాకోక చిలుకలుగా అభివర్ణించారు. ఇటీవల బాల సదన్ కు మంజూరైన రెండు వాషింగ్ మెషిన్లను, ఒక ఫ్రిడ్జ్, స్మార్ట్ టివి, కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కించారు. అదేవిధంగా బాల సదన్ లో ఆశ్రయం పొందుతున్న బాలికలందరికీ, ఒక ట్రంక్ పెట్టె, మగ్గు, బకెట్, చాప, నెలవారీ ఉపయోగపడే, టూత్ పేస్టు, ఆయిల్స్, ఇతర వినిమయ వస్తువులతో కూడిన కిట్లను కలెక్టర్ బహూకరించారు. అలాగే పిల్లలకు ట్రాంక్ పెట్టెలను జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ అందజేశారు. అనంతరం బాల సదన్ ప్రాంగణం అంతా కలియ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లాజాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ, ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్,రెవిన్యూ అధికారి బి. పద్మావతి, ఐసిడిఎస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి, సూపెర్వైజర్ ఊర్మిళ, వేణు, బాల సదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు ఇబ్బంది లేకుండా పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలి

## -జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఏప్రిల్4 మేజర్ న్యూస్ పోలింగ్ ప్రక్రియలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సజావుగా జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి ఆర్వోలను ఆదేశించారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులతోపాటు వికలాంగులను అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలట్లకు సంబంధించి ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి శిక్షణా కేంద్రాలవద్దే పోలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రానికి రాలేని 85 సం.లు నిండిన సీనియర్ ఓటర్లు, దివ్యాంగ ఓటర్లకు ముందుగా 12డి ఫారం ఇచ్చి దరఖాస్తు చేయించాలన్నారు. ఒకసారి ధరఖాస్తు చేసిన తరువాత వారు ఇంటివద్దనే తప్పక ఓటు వేయవలసి వుంటుందన్నారు. సర్వీసు ఓటర్లు, ఎన్నికల సిబ్బంది కి పోస్టల్ బ్యాలట్ తప్పక ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే వృద్దులు, వికలాంగులకు వాహనసౌకర్యం కల్పించాలన్నారు. హెూమ్ ఓటింగ్ లో రహస్యవోటింగ్ కు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రంగ్ రూమ్ లు, డిస్ట్రిబ్యూటింగ్, కలెక్షన్, సిబ్బందికి చెల్లింపుల వద్ద నిపుణులైన సిబ్బందిని నియమించాలన్నారు. ఏ విషయంలో ఎటువంటి తప్పుదొర్లకుండా క్షుణ్ణంగా పరిశీలించుకో వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీవోలు చిన్నికృష్ణ, జయరామ్, డిఎంఅండ్ హెచ్వో డాక్టర్ హేమంత్, ఆర్వోలు మనోరమ, గీతాంజలి, సత్యవాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, తాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# ఎలమంచిలి నియోజకవర్గంలో కలెక్టరు పర్యటన

## పోలింగ్ కేంద్రాల పరిశీలనఅధికారులకు ఆదేశాలు



అనకాపల్లి, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ జిల్లా కలెక్టరు గురువారం ఎలమంచిలి నియోజకవర్గంలో పర్యటించారు. ఎన్నికల సందర్భంగా అధికారులకు తగు ఆదేశాలిచ్చారు. ముందుగా ఎలమంచిలి పట్నంలో కోమటి వీధిలోపోలింగ్ కేంద్రం, సిటి పేటలో ఎపిపిపాఠశాలలోవున్న పోలింగ్ కేంద్రం పరిశీలించారు. అక్కడ మౌలిక వసతులు, ర్యాంప్ లను చూశారు. తరువాత కొక్కరాపల్లి గ్రామం ఎంపిపి పాఠశాలలో వున్న పోలింగ్ కేంద్రాన్ని, ఆతరువాత రాంపబిల్లి మండలంలోని నారాయణపురం, మామిడివాడ, అప్పలరాయుడు పాలెం, పూడి కాలనీలలో గల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అనంతరం అచ్యుతాపురం మండల కేంద్రంలో జెడ్.పి.హెచ్.పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ ఏర్పాట్లు పక్కాగా వుండాలని, చిన్న పొరపాటుకు కూడా అవకాశం ఇవ్వొద్దని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికార్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఎలమంచిలి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మనోరమ, మండల తాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

## కళా వెంకట రావును కలిసిన కలిశెట్టి అప్పల నాయుడు

చీపురుపల్లి ఏప్రిల్ 4(మేజర్ న్యూస్):తెలుగు దేశం పార్టీ మాజీ మంత్రివర్యులు , పొలిటిబ్యూర్ సభ్యులు,చీపురుపల్లి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి శ్రీ కిమిడి కళా వెంకట్రావు ని కలిసిన ఎంపీ అభ్యర్థి శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు గురువారం చీపురుపల్లి లో మర్యాద పూర్వకంగా కలిసారు. నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి గా నియమించిన సందర్బంగా విజయనగరం,శ్రీకాకుళం పార్లమెంట్ కో-ఆర్డినేటర్ పి. శ్రీనివాసరెడ్డిసమక్షంలో మాజీమంత్రి వర్యులు, పొలిటిబ్యూరో సభ్యులు చీపురుపల్లి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు ని మర్యాద పూర్వకంగా కలిశారు. విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు అనంతరం పార్టీ విజయానికి దోహదపడే అంశాలు పై ఇరువురు చర్చించుకున్నారు ..

# కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్

## -తొమ్మిది విభాగాలతో నిరంతరం పని చేస్తుంది
## -సామాజిక మాధ్యమాలు, వీడియోల ద్వారా ప్రచారాలపై నిఘా
## -జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి జిల్లాలో ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని అందరికీ తెలియజేయడం, ఎన్నికలలో నిబంధనలను అతిక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకోవడం కొరకు ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ పని చేస్తుందని చెప్పారు. దీనిలో ముఖ్యంగా తొమ్మిది విభాగాలుంటాయని మీడియా మోనటరింగ్, సోషల్ మీడియా మోనటరింగ్, కంప్లైంట్స్ మోనటిరింగ్, కాల్ సెంటర్, కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్, ఎక్స్ పెన్డీచర్ మొనటరింగ్, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, వాహనాల పర్యవేక్షణ (జిపియస్ ట్రాకింగ్), వెబ్ క్యాస్టింగ్ విభాగాలుంటాయని చెప్పారు. జిల్లాలో జరిగే ఎన్నికల ప్రక్రియ మొత్తం ఇక్కడి నుండే గమనించవచ్చన్నారు. ఈ విభాగాలన్నింటికీ జిల్లా అధికారులు నేతృత్వం వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ శాఖలలో వున్న నిపుణులైన సిబ్బందిని ఎంపికచేసి నియమించడం జరిగిందన్నారు. గ్రీవెన్స్ కాల్ సెంటర్ లో టోల్ ఫ్రీ నం . 1950, ల్యాండ్ లైన్ నం.08924 226599 నంబరుకు వచ్చిన ఫిర్యాదులను జరుగుతుందన్నారు. కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్ లో పోలింగ్ ప్రక్రియను పరిశీలించి తగిన సమాచారాన్ని సేకరించి పంపిస్తారన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ విభాగంలో ఫ్లయింగ్ స్క్వాడ్ తీసిన వీడియోలను వీడియో వీవింగ్ టీమ్ పరిశీలించి ఎన్నికలలో పార్టీలు అభ్యర్థులు ఎన్నికల కోడ్ ను పాటిస్తున్నదీ లేనిదీ గమనించి తగిన చర్యలు చేపడతారని చేప్పారు. జి.పి.ఎస్. ట్రేసింగ్ ద్వారా వాహనాల గమనాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. వాహనాల పర్యవేక్షణ విభాగంలో అవసరాల మేరకు వివిధ వాహనాలను అందించడం వెబ్ కాస్టింగ్ ద్వారా వివిధ చెక్ పోస్ట్ ల వద్ద స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ లు చేస్తున్న తనిఖీలను పరిశీలించడం జరుగుతుందని వివరించారు.

# నటుడు విజయ్ వర్మతో లైజాల్‌టెస్ట్ వాట్ యు ట్రస్ట్

విశాఖపట్నం: భారతదేశంలో ప్రముఖ డిస్ ఇన్ఫెక్టెంట్ బ్రాండ్ లైజాల్ ఒక విలక్షణమైన, విస్తృత శ్రేణి పరీక్షా సవాలు టెస్ట్ వాట్ యు ట్రస్ట్ ను ప్రారంభించింది. ఫినైల్స్ లో వినియోగదారుల నమ్మకాన్ని ప్రశ్నించడానికి క్రిములను చంపడంలో మరియు క్లీనింగ్ లో వాస్తవమైన నిదర్శనంతో వాటి సామర్థ్యం నిర్వీర్యం చేయడానికి మీరు విశ్వసించే వాటిని పరీక్షించండి. కొనాలని నిర్ణయించడానికి ముందు కస్టమర్స్ నేడు అన్ని రకాల ఉత్పత్తులను పరీక్షిస్తున్నారు. అయితే, వారు ఫ్లోర్ క్లీనర్స్ మరియు డిస్ ఇన్ఫెక్టెంట్స్ వంటి ఇంటి సంరక్షణ ఉత్పత్తుల కోసం తరాల నమ్మకం మరియు పరిచయాలపై ఆధారపడతారు, ఫినైల్స్ యొక్క స్ట్రాంగ్ చేదు వాసనను వాటికి సూక్ష్మక్రిములను చంపడానికి శుభ్రపరిచే సమర్థతకు నిదర్శనంగా అనుసంధానం చేస్తారు. తన వినూత్నమైన కాంపైన్ తో, లైజాల్ ఇంటి శుభ్రతను నిర్వహించడానికి వారు విశ్వసించే ఫినైల్స్ ను పునః అంచనా వేయడానికి వినియోగదారులను ఎంతో ధైర్యంగా సవాలు చేస్తోంది. ముందస్తుగా పరీక్షించడానికి ప్రచారం చేయడం ద్వారా, తమ కుటుంబ భద్రత మరియు రక్షణకు మరియు ఇతర ఉత్పత్తుల వలే ఫ్లోర్ క్లీనర్స్ కు వర్తించే అదే పరిశీలనతో ప్రాధాన్యత ఇవ్వడానికి లైజాల్ ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తోంది.జెర్మ్-కిల్ మరియు క్లీనింగ్ సామర్థ్యం కోసం లైజోల్ కు వ్యతిరేకంగా శాస్త్రీయమైన పరీక్షకు గురవడానికి తమ ఫినైల్ బ్రాండ్స్ ను నామినేట్ చేయవలసిందిగా ఈ కాంపైన్ వినియోగదారులను ఆహ్వానిస్తోంది. నామినేట్ చేయబడిన 10 టాప్ ఫినైల్స్ పరీక్షించబడతాయి మరియు తుది ఫలితాలు స్వతంత్ర ఐఎస్ఓ - ధృవీకరణ ల్యాబ్ ద్వారా ప్రచురించబడతాయి. పాల్గొనేవారికి హామీ ఇవ్వబడిన బహుమతులతో ప్రతి సమర్పణ కోసం, వినియోగదారులు ఐప్యాడ్స్, రిఫ్రిజిరేటర్స్ మరియు వాషింగ్ మెషీన్స్ తో సహా వారానికి ఒకసారి బంపర్ బహుమతులను గెలుచుకునే అవకాశం ఉంటుంది

# వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు,




నాతవరం మేజర్ న్యూస్. నాతవరం మండలంలో వివిధ గ్రామాల చెందిన 200 మందికి పైగా వాలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. నాతవరం మండల ఎంపీడీవో జే. రాంబాబుకు రాజీనామా లేఖలను అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్ గా ప్రజలకు సేవలు అందిస్తున్నా, తమకు ప్రతిపక్షాలు ఇబ్బందులకు గురి చేయడమే దీనికి కారణమని చెప్పుకొచ్చారు. రాజీనామాలను ఆమోదించాలని వారు కోరారు.

# ప్రజల సమస్యలే నా ఎజెండా...

## - పాతపట్టణం ఆధునీకరణే నా ధ్యేయం
## - 34వ వార్డు ఎన్నికల ప్రచారంలో దక్షిణం ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖపట్నం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:**ప్రజల సమస్యలే నా ప్రధాన ఎజెండాఅని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో34వ వార్డులో రెండోవ రోజు గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో వాసుపల్లికి ఘన స్వాగతం పలికారు. ముందుగా శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం కొబ్బరి తోట వద్ద ఎన్నికల ప్రచార ప్రారంభమై ఆయా ప్రాంతాలలో గడపగడపకు స్థానిక ప్రజలకి పలకరిస్తూ అభివాదం చేస్తూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎక్కడికి అక్కడ స్థానిక ప్రజలు స్వతహాగా ముందుకు వచ్చి వాసుపల్లి రెండేళ్ల ఎమ్మెల్యే సేవలను గెలిపించుకుంటామని జై వాసుపల్లి అంటూ నినాదాలు పలికారు. హారతులు ఇచ్చి పూలమాలలు వేస్తూ స్థానికులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ ఇక్కడి పుట్టి పెరిగిన దక్షిణ నియోజకవర్గంతో తనకెంతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. ఇక్కడి పేదల కష్టం, పాత పట్టణం చెందాల్సిన అభివృద్ధి, పొల్యూషన్ వంటి తదితర సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందన్నారు. పేదలు ఆర్థిక అభివృద్ధి, పాతపట్నం ఆధునీకరణ చేయడం జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ప్రజలు మరొకసారి జగనన్నను గెలిపించుకోవాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కుళ్లే కుతంత్రాలు చేస్తున్న ప్రతిపక్షాల నామరూపాలు లేకుండా చేయాలని ప్రజలను వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో 34వార్డు వైసిపి నాయకులు లింగాల శ్రీను, లండా రమణ, వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోమటిపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించిన కొండపల్లి శ్రీనివాస్



దత్తి రాజేరు ఏప్రిల్ 4(మేజర్ న్యూస్): దత్తిరాజేరు మండలం కోమటిపల్లి,దాసరిపేట గ్రామాల లో పర్యటిస్తూ తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలను తెలుగుదేశం జనసేన భాజపా ఉమ్మడి అభ్యర్థి లిశ్రీ కొండపల్లి శ్రీనివాస్ కలుసుకున్నారు వారితో మాట్లాడుతూ పార్టీ గెలుపుకు అందరు కలిసికట్టుగా పనిచేసి , నియోజకవర్గం అభివృద్ధి పథంలో అందరు భాగస్వామ్యం కావాలని కోరారు.

# చంద్రబాబు తోనే బీసీలకు న్యాయం

బాడంగి, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే బీసీలు అందరికీ న్యాయం జరుగుతుందని బొబ్బిలి నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీలఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయన మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడు లు అన్నారు గురువారం కోడూరు గ్రామంలో విజయనగరం పార్లమెంటు బీసీ సాధికారత కొప్పల వేలమ జిల్లా కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు, టిడపి పార్టీ మండల అధ్యక్షులు తెంటురవిబాబుఆధ్వర్యంలోగురువారం జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కొల్లి అప్పలనాయుడు బీసీ డిక్లరేషన్ ప్రజలకు చదివి వినిపించారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే 4000 రూపాయలు పించను ఇంటి వద్దకే వెళ్లిఅందజేస్తామని, బీసీలకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని, ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేసే అర్హత కలిగిస్తామని పలు అంశాలను ప్రజలకు వివరించారు మాజీ ఎమ్మెల్యే తెంటులక్ష్మం నాయుడు మాట్లాడుతు వైకాపా ప్రభుత్వం 50% మేనిఫెస్టో హామీలు కూడా నెరవేర్చలేదని ప్రజలను మోసం చేశారని మళ్లీ ఏ మొహం పెట్టుకుని ఓట్ల అడగడానికి వస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. నిరుద్యోగులు కు జాబ్ లెస్ క్యాలెండరు చివరికి మిగిలిందని రైతులను మోసం చేసారని 200 రూపాయలు పింఛను 2000 రూపాయలు చేసిన ఘనతచంద్రబాబు నాయుడు దేనని 3000 పింఛన్ ఇస్తానని చెప్పిన వైకాపా దఫా ధపలుగా 250 రూపాయలు పెంచుతూ వెళ్లిందని ఆయన విమర్శించారు బేబీ నాయన మాట్లాడుతూ మద్యపాన నిషేధము అని చెప్పిప్రజల జీవితాలతో ఆటలాడుతూ నాణ్యతలేని



మధ్యమును అధిక ధరలకు అమ్ముతుందని మద్యం తాగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఇదేనా వైకాపా ప్రభుత్వం చేసిన మద్యపానం నిషేధం అని ఆయన ఎద్దేవా చేశారు అవ్వ తాతలకు ఇచ్చిన పింఛన్లు కూడా వైకాపా పార్టీ రాజకీయం చేస్తుందని ఆయన విమర్శించారు తెలుగుదేశం ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థకు వ్యతిరేకం కాదని ఎన్నికల నేపథ్యంలో వాలంటీర్లు ఎన్నికలకు దూరంగా ఉండాలని తప్ప మరొక ఉద్దేశం టీడీపీకి లేదని తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక వాలంటీర్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు పార్టీ కార్యదర్శి ఎల్ సత్యం మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ్ సర్పంచ్ టి చిరంజీవి రావు కొల్లి సత్యారావు, కొల్లి కురీమి నాయుడు, ప్రసాద్ పుష్పనాదం రెడ్డి జగన్మోహనరావు మండలంలో గల తాజా మాజీ టిడిపి పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 12 మంది వాలంటీర్లు రాజీనామా



బొబ్బిలి, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: పట్టణం లోని 16వ సచివాలయం వాలంటీర్లు గురువారం తమ విధుకు రాజీనామా చేశారు. బొబ్బిలి, 16వ సచివాలయం వాలంటీర్స్ 12 మంది వారి విధులకు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు ఎస్ సౌజన్య, వేణుగోపాల్ తదితరులు మాట్లాడుతూ తమ పైన్ టిడిపి, జనసేన నాయకులు చంద్రబాబు నాయుడు, పవణ్ కళ్యాణ్ తదితరులు మొదటి నుంచి తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. నేడు అవ్వ తాతలు కు పింఛను లో పంపిణీ లో ఇబ్బందులు పడుతున్నారని, దానికి కారణం ప్రతి పక్ష నాయకుడు అని విమర్శించారు. తమ మనోభావాలను తీవ్రంగా దెబ్బతిన్నాయి అని అందుకే రాజీనామా చేసేస్తున్నామని తెలిపారు. అనంతరం వాలంటీర్లు వేణుగోపాల్ మాట్లాడుతూ తామంతా స్వచ్ఛందంగా ప్రభుత్వ పథకాల ను, ఆశయాలు ను ప్రజల్లోకి వెళ్లతామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి కి రాజీనామా పత్రాలను మూకుమ్మడిగా అందజేశారు.

## తారాపురంలో ఇంటికి వెళ్లి పెన్షన్ అందిస్తున్న సచివాలయ ఉద్యోగి



రామభద్రపురం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: మండలంలో ఉన్న అన్ని గ్రామ సచివాలయ ఉద్యోగులు పెన్షన్ పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారుస శివాలయ ఉద్యోగులు నడవలేని పెంచినదారులు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టారు అన్ని సచివాలయం దగ్గర పెన్షన్ దొరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు టెంట్లు సాగునీటి సౌకర్యం కల్పించారు మండలంలో 90 శాతం పెన్షన్స్ పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు మిగిలిన వారికి శుక్రవారం పెన్స్ ఇస్తామని అధికారులు తెలిపారు.

# మళ్ళీ ఏపీలో జగన్ ప్రభంజనం ఖాయం మండల సమావేశం

శృంగవరపుకోట, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మళ్ళీ జగన్ ప్రభంజనం ఖాయమని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఎస్. కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎల్.కోట మండలంలోని గోల్డ్ స్టార్ జంక్షన్ వద్దగల ఓ ఫంక్షన్ హాల్లో వైసీపీ మండల అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం నిర్వహించిన వైసీపీ మండల విస్తృతస్థాయి సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు దుర్మార్గపు ఆలోచనతో వాలంటీర్లపై తప్పుడు ఫిర్యాదులు చేసి రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ నిలుపుదల చేయించారని, తప్పించుకునేందుకు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేశారని మంత్రి మండిపడ్డారు. సామాన్యుడు బావుండాలనే ఆలోచన చంద్రబాబుకు లేదని ఏద్దేవా చేశారు. ఎన్టీఆర్ పార్టీ ఏమని పెట్టారో అందుకు భిన్నంగా చంద్రబాబు వ్యవహారిస్తూ సామాన్యుడికి ఆ పార్టీలో మనుగడ లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఎల్. కోట మండలంలో 13గ్రామాల్లో కాస్త మనస్పర్థలు ఉన్నాయని ల ఉన్నాయని, వాటిని సరిచేసుకుని సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. వేదికపై ఉన్న వారంతా సమన్వయమైతే.. ముందున్న కార్యకర్తలు సమన్వయమౌతారంటూ మంత్రి సభలో సూచించారు. ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు కలిసి సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందించిన జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడం రాష్ట్రానికి చాలా అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యేగా కడుబండిని, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ ని ఫ్యాన్ గుర్తుపై



ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి జగన్ కు బహుమతిగా ఇస్తామంటూ సభలో నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే , నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్ కుమార్, డీసీసీబి చైర్మన్ వేచలపు చినరామనాయుడు, జెడ్పీటీసిలు తూర్పాటి వరలక్ష్మి, సేనాపతి అప్పారావు, జేసిఎస్ మండల ఇంచార్జ్ యడ్ల కిషోర్ కుమార్, మండల యువజన అధ్యక్షులు తూర్పాటి అప్పలరాజు, వైస్ ఎంపీపీలు ఆవాల శ్యామల, ముదునూరి శ్రీనుబాబు రాజు, కొత్తవలస, జామి మండల పార్టీ అద్యక్షులు ఒబ్బిన నాయుడు, గొర్లె రవి కుమార్, వైసీపీ నాయకులు కూరాకుల సూర్యరావు, కొట్యాడ శ్రీను, మహేష్, రాజు, మదీనా, కిష్టప్పదొర, పి. వెంకటేష్,బొకం అప్పారావు, మండలంలో ఉన్న ముఖ్యనాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం టిడిపికే సాధ్యం

### చోడవరం టిడిపి అభ్యర్థి కె ఎస్ ఎన్ రాజు



రావికమతం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం టిడిపి ప్రభుత్వంలోనే కొనసాగిందని చోడవరం టిడిపి అభ్యర్థి కేఎస్ ఎన్ రాజు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సంఘ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇసుక రవాణా పై ఆంక్షలు, ప్రభుత్వమే ఇసుక వ్యాపారాన్ని చేతిలోకి తీసుకోని భారీగా పెంచిన ధరల వలన భవన నిర్మాణ రంగం రాష్ట్రంలో దాదాపు ఉనికి కోల్పోయింది అన్నారు. ఫలితంగా ఈ రంగంపై ఆధారపడ్డ కార్మికులు విదినపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే భవన నిర్మాణరంగానికి పూర్వ వైభవం వస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరు టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ గెంజీ మోది నాయుడు , రాజన కొండ నాయుడు, పులగాయల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నౌపడలో అధ్వానంగా పారిశుద్ధ్యం

## పరిసరాలను పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

సంతబొమ్మాళి, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: గ్రామస్థాయిలోనే సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ లక్ష్యాన్ని నౌపడ పంచాయితీ కార్యదర్శి నీరుగారుస్తున్నారు. ప్రతిరోజు సచివాలయంలో సిబ్బంది అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ నౌపడ పంచాయతీ కార్యదర్శి సమయపాలన పాటించడం లేదని, ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియదని సార్వత్రిక విమర్శలు వినిపిస్తున్నాయి. గురువారం సచివాలయంలో పింఛన్ల కోసం లబ్ధిదారులతో కిక్కిరిసిపోయినప్పటికీ పంచాయితీ కార్యదర్శి తమకేమీ పట్టనట్లుగా 12 గంటలకు వచ్చారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే గతంలో ఈ



పంచాయతీ కార్యదర్శి సమయపాలన పాటించడం లేదని ఉన్నతాధికారులు దృష్టికి వెళ్లిన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో ఉమా సుందరిని వివరణ కోరగా పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు.

# సూర్య 17 విజయనగరం

## టిడిపిలోకి వలసల పరంపర



రేగిడి, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: మండలం లో వైసిపి నుండి టిడిపి లోకి వలసల పరంపర కొనసాగుతోంది.గురువారం శ్యాంపురం క్యాంపు కార్యాలయంలో ఖండ్యాం పంచాయతీ నుండి మాజీ ఎంపీటీసీ బట్న సూర్యనారాయణ తో పాటు 30కుటుంబాలు వైసిపి నుండి టిడిపి లో చేరారు.వీరిని మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కోండ్రు మురళీ మోహన్ టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సోమరాజుపేట గ్రామానికి చెందిన మజ్జి కోటి, శ్రీనివాసరావు లతో పాటు 15కుటుంబాలు వైసిపి ని వీడి టిడిపి లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్ళీ చంద్రబాబు నాయుడు అయితే ప్రజల కష్టాలు తీర్చగలరని నమ్మకం తో ఉన్నారన్నారు.టిడిపి కూటమి హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, కోడిశ సర్పంచ్ గురాన రమేష్, హరిప్రసాద్, బాలి రామినాయుడు, ధనుంజయ్, శంకర్, రమణ, మదీన్ ఖాన్, వంగర మండల నాయకులు బెజ్జిపురపు త్రినాధరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దోచేసిన వైసీపీ : టీడీపీ

### చీపురుపల్లిలో ప్రచారం ప్రారంభించిన కళా..



చీపురుపల్లి, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచేసిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, టీడీపీ కిమిడి కళా వెంకటరావు విమర్శించారు. కూటమి అభ్యర్థిగా టీడీపీ ప్రకటించిన తరువాత తొలిసారి గురువారం చీపురుపల్లి వచ్చిన ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ముందుగా చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామలింగాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మనసాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి నేరుగా చీపురుపల్లి చేరుకొని ప్రధాన రహదారిపై ప్రచారం చేస్తూ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు గద్దె బాబురావు, సీనియర్ నాయకుడు కె త్రిమూర్తులు రాజు, మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు తదితర నాయకుల ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని కండువా వేసి ఆహ్వానం పలికారు. విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో దొరికింది దొచేసి దాచుకున్నారన్నరు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తనను ఇక్కడ పోటీ చేయమని ఆదేశించిన మీదట ఇక్కడి నుంచి పోటీకి సిద్ధమైనట్టు తెలిపారు. కుటుంబంలో సమస్యలో పరిస్కరించుకుం టామన్న రు. ప్రత్యర్థులు ఎవరైనా, ఎంతటి వారైనా తాను దూసుకుపోతానని, టీడీపీ కంచుకోటగా వున్న చీపురుపల్లి నియోజకవర్గానికి పూర్వవైభవం తీసుకువస్తానని చెప్పారు. ఆయనతో పాటు చీపురుపల్లి మండల, పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధులకు అందించే పింఛన్‌లోనూ చంద్రబాబు రాజకీయం

- రానున్న జగన్ ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే ప్రభుత్వ పథకాలు
- కోనాడ లో వైకాపా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే బడ్డుకొండ వెల్లడి



పూసపాటిరేగ, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: వృద్ధులు, వికలాంగులకు అందించే పింఛన్ల విషయంలో కూడా చంద్రబాబు నాయుడు రాజకీయం చేసి పింఛన్దారులను కష్టపెట్టడం అన్యాయమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కోనాడ సచివాలయం పరిధిలో ఉన్న కోనాడ, బొడ్డు గురయ్యపేట, బొడ్డు వెంకటేశంపేటలలో నెల్లిమర్ల వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే అయిన బడ్డుకొండ అప్పలనాయుడు ఎమ్మెల్సీ సురేష్ బాబు, వైకాపా సీనియర్ నేత అయిన కందుల రఘుబాబులతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో రానున్నది వైసీపీ ప్రభుత్వం అని, నెల్లిమర్ల నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యేగా మూడోసారి విజయాన్ని సాధించనున్నట్లు ఎమ్మెల్యే బొడ్డుకొండ అప్పలనాయుడు ధీమా వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడరాదన్న ఉద్దేశంతో గ్రామ సచివాలయం ఏర్పాటు చేసి గ్రామ వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇళ్లకే వాలంటీర్లు సేవలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. గత ఐదేళ్ల నుంచి వాలంటీర్లు పింఛన్లను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే అందిస్తుండగా, చంద్రబాబు నాయుడు రాజకీయం చేసి పింఛన్లు వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయనీయకుండా ఎన్నికల కమిషన్ ఫిర్యాదు చేసి అడ్డు తగలడం చంద్రబాబు దురహంకారానికి నిదర్శనం అన్నారు. రానున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు వైసీపీ గెలుస్తుందని జగన్ ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధికి జగన్ ప్రభుత్వం తోడ్పాటునిస్తుందన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ వ్యక్తం చేశారు అంతకుముందు ఎమ్మెల్యే బొడ్డుకొండ ఎన్నికల ప్రచారానికి విచ్చేయగా గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి విజయ తిలకాన్ని దిద్దారు. బాణాసంచా, భాజా భజంత్రీలతో ఎమ్మెల్యే బడ్డుకొండ ఎన్నికల ప్రచారాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు,, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్దన రావు,, వైస్ ఎంపీపీలు చంటి రాజు, రమేష్, రామతీర్థం బోర్డు సభ్యులు త్రినాధరావు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిలో 150 కుటుంబాలు చేరిక



బాడంగి, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: మండలంలోని కోడూరు పంచాయతీ పరిధిలో గల రామచంద్రపురం కోడూరు గ్రామానికి చెందిన సుమారుగా 150 కుటుంబాలు గురువారం వైకాపా పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరారు తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీలు బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయన మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడులు సమక్షంలో టిడిపి కండువా వేసుకున్నారు వీరిలో ఐదుగురు గ్రామ వార్డు మెంబర్లు జోగి శ్రీను, ఇప్పిలి రమేష్, మరిపి సతీష్, భోగి రాము, కె సింహాచలం లు ఉన్నారు ఈ సందర్భంగా ఇరువురు నేతలు మాట్లాడుతూ ఈ చేరికలకు కొల్లి అప్పలనా యుడు కుటుంబం ప్రోత్సాహం ఎంతో ఉందని కొనియాడారు వైకాపా ప్రభుత్వం హయాంలోకనీసం కొన్ని గ్రామాల్లో త్రాగునీరు ఇవ్వలేనిపరి స్థితిలో ఉందని రహదారులు అధ్వానంగా ఉన్నాయని విమర్శించారు బేబి నాయన గెలుపుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని తెంటు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి పార్టీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తెంటురవి బాబు, విజయనగరం పార్లమెంటు బీసీ సాధికారత కొప్పల వెలమ జిల్లా కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు, కార్యదర్శి ఎల్ సత్యం, సర్పంచ్ టీ చిరంజీవి రావు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ, రెడ్డి జగన్మోహన్రావు పుష్ప నాదం తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బేబినాయన



బొబ్బిలి, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బొబ్బిలి పట్టణంలో గల 13వ వార్డుకి సంబంధించి మహారాణి పేట నందు తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ బేబినాయన గడప గడపకి వెళ్లి ప్రచారం చేస్తూ,ప్రజలతో మమేకం అయ్యి వారి మద్దతు కోరడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో బేబినాయన తో పాటుగా,13వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి బొట్ట.తిరుపతమ్మ ,మాజీ కౌన్సిలర్ గొర్లి.అంకుల్ ,వార్డ్ ఇంచార్జ్ బొట్ట.శివ, గారు,బొట్ట.అప్పారావు, పట్టణ అధ్యక్షులు రాంబార్కి.శరత్ బాబు,జనసేన పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి బాబు.పాలూరు ,మాజీ ఏఎంసీ ఛైర్మన్ పువ్వల.శ్రీనివాసరావు, పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి.శ్రీనివాసరావు, విజయనగరం పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు సుంకరి. సాయిరమేష్, బొబ్బిలి పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బర్లి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి

- భద్రత నియమాలు పాటించాలి
- బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు



బొబ్బిలి, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: బొబ్బిలి మున్సిపాలిటీ లో గల పాత బొబ్బిలి జంక్షన్ వద్ద, ఎస్డిపిఓ, బొబ్బిలి డిఎస్పీ పి. శ్రీనివాసరావు గురువారం వాహన చోదకులతో రహదారి భద్రత సూచనలు చేయటం జరిగింది. ముఖ్యంగా వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, రోడ్డు భద్రత నియమాలు అన్ని పాటించి యాక్సిడెంట్ ద్వారా సంభవించే ప్రమాదాలను, మరణాలను అరికట్టాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఎస్.ఐ శ్రీ. వి. బలరామకృష్ణ, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గోవర్ధనపురం పోలింగ్ స్టేషన్ను సందర్శించిన సబ్ ఇన్స్పెక్టర్ అప్పారావు




సారవకోట, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం పెద్ద లంబ పంచాయతీ గోవర్ధనపురం గ్రామపోలింగ్ స్టేషన్ను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ జి అప్పారావు సందర్శించారు పోలింగ్ స్టేషన్లో లో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన చూసించారు అలాగే పోలింగ్ స్టేషన్ లో ఎటువంటి అవంచానియా సంఘ టనలు జరగకుండా చూడాలని ఆయనతెలిపారు స్థానిక పోలింగ్ స్టేషన్ లో ఎటువంటి అసౌకర్యలకు తావు లేకుండా సజావుగా పోలింగ్ జరపాలని కోరారు ఎటువంటి గొడవలు జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్ ఐ అప్పారావు తెలిపారు.

## చెట్టుకు ఉరేసుకుని ఒకరు మృతి



రామభద్రపురం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: మండల పరిధిలో తారాపు రం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని అమలు చెందినట్లు ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు మద్యం తాగవద్దని కుటుంబ సభ్యులు వారించడంతో బేబర సత్యనారా యణ నలుపు ఏడు సంవత్సరాలు చింతచె ట్టుకుని ఉరేసుకుని మృతి చెందినట్లు ఆయన తెలిపారు మృదేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం బడింది ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమని మృతుని భార్య భవర మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు.

## వైకాపా నుంచి భారీగా వలసలు

### జనసేన తీర్థం పుచ్చుకున్న పలువురు ప్రజాప్రతినిధులు



పూసపాటిరేగ, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు వైకాపా పార్టీని వీడి భోగాపురం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నియోజకవర్గ అభ్యర్థిని లోకం మాధవి సమక్షంలో గురువారం రాత్రి చేరారు. పూసపాటిరేగ మండలానికి చెందిన కొప్పెర్ల పంచాయతీ సర్పంచ్ శంఖా బత్తుల సత్తిబాబు తన అనుచర గణంతో కలిసి లోకమాధి సమక్షంలో పార్టీ కండువా నువ్వు వేసుకో గా, తన అనుచరుగణం కూడా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. గోవిందపురానికి చెందిన సర్పంచ్ బాల రామలక్ష్మి, ఉప సర్పంచ్ బాల అప్పలరాజు తోపాటు గ్రామానికి చెందిన పలువురు వైకాపాను వీడి జనసేన పార్టీలో చేరగా వారందరికీ లోకం మాధవి పార్టీ కండువాలను వేసి సాధారంగా ఆహ్వానించారు. పూసపాటిరేగ పంచాయతీకి చెందిన వైకాపా యూత్ లీడర్ మహంతి శివ వైకాపాల వీడి వారి అనుచరుగణంతో లోకం మాధవి సమక్షంలో జనసేన పార్టీలో చేరగా వారికి లోకం మాధవి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలను వేశారు. డెంకాడ మాజీ జడ్పిటిసి కంది సూర్యనారాయణ, అతని కుమారుడు అక్కివరం సర్పంచ్ కిరణ్ లోకం మాధవి సమక్షంలో జనసేనలో చేరగా వారికి పార్టీ కండువాలను వేసి సాధారణంగా ఆహ్వానించారు. డెంకాడ మండలానికి చెందిన సిరిపురం మాజీ సర్పంచ్ నర్స నాయుడు కూడా లోకం మాధవి సమక్షంలో జనసేన పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. అదే విధంగా సతివాడ మరి కొన్ని పంచాయతీలు చెందిన వారు కూడా వైకాపాను వీడి జనసేన పార్టీలో చేరగా వారందరికీ లోకం మాధవి పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకం మాధవి మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలు నచ్చి వైకాపాతో ఇసుక చెందిన వారంతా జనసేన పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. జనసేన కూటమి అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రానికే తలమానికంగా తీర్చిదిద్దనున్నట్లు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ముఖ్య నాయకులు కాకర్లపూడి శ్రీనివాసరాజు, జలపారి శివ, పతివాడ శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి కోసం వైసీపీని గెలిపించాలి

### మాడుగుల వైసీపి అభ్యర్థి ఈర్లె అనురాధ



మాడుగుల, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: సంక్షేమం, అభివృద్ధి వైసీపీతోనే సాధ్యమని మాడుగుల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. గురువారం ఉదయం శంకరం, కుర్మనాధపురం, సత్యవరం, డి.గొటివాడ సాగరం పంచాయతీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14 ఏళ్ల పాలించిన టిడిపి హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందర్నీ మోసం చేశారని, ఇప్పుడు మీ ఇళ్లకు వస్తున్న టిడిపి నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మోసపూరిత పార్టీలను నమ్మకుండా మేలు చేసే వైసిపిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళపురెడ్డి వెంకట రాజారామ్, వైసిపి మండల అధ్యక్షులు పెదబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు, మాడుగుల టౌన్ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## రాష్ట్ర శ్రేయస్సు కోసం ఎన్డీఏ కూటమిని గెలిపించండి

### మాడుగుల నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి పైలా ప్రసాదరావు



మాడుగుల, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: రాష్ట్ర శ్రేయస్సు కోసం ఎన్డీఏ కూటమిని గెలిపించాలని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమిని గెలిపించాలని మాడుగుల నియోజకవర్గ మహాకూటమి అభ్యర్థి పైలా ప్రసాదరావు అన్నారు. గురువారం మాడుగుల నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో కూటమి సభ్యులతో కలసి విలేకర్లతో మాట్లాడారు. ఈ సమావేశంలో అనకాపల్లి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ సోదరులు సీఎం సురేష్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి చీలిక కోసమని వైసీపీ చేస్తున్న అసత్యప్రచారాన్ని ప్రజలు ఎన్నటికీ నమ్మబోరన్నారు. ఐక్యతకు నాందిగా కూటమి రాష్ట్ర ప్రయోజనాల దిశగా ముందుకు వెళ్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అంటే కూటమి అనేలా రానున్న ఎన్నికల్లో ప్రజలే తమను గెలిపిస్తారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ కొడుతున్నారని, చంద్రన్న ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా అనకాపల్లి పార్లమెంటరీ, మాడుగుల నియోజకవర్గాల గెలుపుకు కూటమి శ్రేణులు చేస్తున్న కృషి అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు పుట్టా గంగయ్య, మాడుగుల నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జి మేరపురెడ్డి శ్రీనివాసరావు, మాడుగుల మండలం బీజేపీ పార్టీ అధ్యక్షులు ఉండూరు రాజు, జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి రాయపురెడ్డి కృష్ణ, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రొబ్బ మహేష్, వరాహమూర్తి, గెట్ట రామారావు, మాడుగుల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అద్దిపల్లి జగ్గారావు, ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, క్లస్టర్ ఇంచార్జి పుప్పాల రమేష్, కాళ్ల నర్సింగ రాజు, మాడుగుల టౌన్ పార్టీ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ, బుద్దా రమణ, లెక్కల కాసుబాబు,పెరిచర్ల సూర్యనారాయణ రాజు, వడ్డి రాజకుమార్, చింతలపాటి కళ్యాణ చక్రవర్తి, అప్పాన వెంకటరమణ, అప్పాన భాస్కరరావు, మరువాడ ఈశ్వరరావు, దాడి రామ లక్ష్మణరావు, ఎల్లపు రాము, తలారి వంశీ, మండలంలో ముఖ్య జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగన్ మద్దత్తుగా నా తల్లిని గెలిపించండి

### సంక్షేమ పథకాలు కొనసాగించాడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటయ్యండి



కొత్తూరు, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్: పేదబడుగు వర్గాల అభ్యున్నతికి జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగించేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటయ్యాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం|శ్రీకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన కొత్తూరు లో వరుసగా నాల్గవ రోజు అల్లు వీధి, బాపన వీధి, మేదర వీధి, యస్ సి వీధిలలో ఆయన కొత్తూరు మండల వైసీపీ నేతలతో కలసి పర్యటించారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం రావాలంటే పాతపట్నం నుండి పోటీ చేస్తున్న నాతల్లి ని గెలిపించాలని కోరారు.వీధులలో పర్యటించి నప్పుడు వృద్ధులను కలసి సామాజిక భద్రత పెన్షన్లు తీసుకొన్నారా అంటూ అడిగి తెలుసు కొన్నారు. మరో సారి ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వాలని కోరారు. గత నాలుగు రోజుల నుండి కొత్తూరు లో ఇంటింటి కి వెళ్లి ఓటర్ల ను స్వయంగా కలసి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఓం శ్రీకృష్ణ ప్రచారంలో ఎవరిని ఉద్దేశించి మాట్లాడక, పార్టీలకు వ్యతిరేకంగా విమర్శించడం చేయకుండా తన తల్లి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం విశేషం. ఇంటింటి కి వెళ్లి వారి యోగక్షేమాలు అడుగుతూ కుశల ప్రశ్నలు వేస్తూ ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన వెంట కొత్తూరు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సిహెచ్ సూర్యనా రాయణ, వైసీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు,మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, గండివలస ఆనందరావు, గంధవరపు నాగేంద్ర, పెదకోట సాదుబాబు, టి కృష్ణమోహన్, , ఆగతముడి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి అన్ని చర్యలు



రామభద్రపురం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్: రానున్న సార్వత్తులు ఎన్నికల్లో తమ ఓటు హక్కును శ్వేత వాతావరణం వినియో గించుకు నేనెందుకు అన్ని చర్యలు తీసుకు న్నట్లు బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ తిరుమల్ రావు తెలిపారు రామబాద్రపురం పోలీస్ స్టేషన్లో గురువైన గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే అన్ని గ్రామాల్లో సాహితి పోలీసులతో మార్చి

ఫస్ట్ నిర్వహిస్తున్నామని వివాదాలు తగులకొండ అన్ని గ్రామాల్లో రాజకీయ నాయకులు తో సమావేశంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు కొన్ని గ్రామంలో రాజకీయ నాయకుల పై బైండ్ వర్క్ చేస్తున్న నమోదు చేశామని ఆయన తెలిపారు ఈ సమావేశంలో జ్ఞాన ప్రసాద్ పాల్గొన్నారు.

# దక్షిణం లో వంశీ గారి ప్రచారంలో సముద్రంలా ఉప్పొంగిన జనం

**గజమాలలు, పూలమాలలు తో ప్రతి వీధిలో స్వాగతం పలుకుతున్న ప్రజా సమూహం**
**ఘన విజయం ఖాయమంటూ వెల్లువెత్తిన అభిమానం**
**ఓప్రచారంలో పాల్గొన్న పెద్దలు సుధాకర్ గారు, స్థానిక కార్పొరేట్**



**విశాఖపట్నం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** ఈరోజు దక్షిణ నియోజకవర్గం లో 33 వార్డ్ లో ఎన్నికల ప్రచారాన్ని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మరింత విస్తృతం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు గాజు గ్లాసు గుర్తుపై, ఎంపీ అభ్యర్థి అయిన భరత్ గారికి సైకిల్ గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. స్థానిక ప్రజల యొక్క సమస్యలును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అధికారం లోకి వచ్చిన వెంటేనే ఇప్పటి వరకు పరిష్కారం కానీ ఎలాంటి సమస్య అయినా పూర్తి చేసే బాధ్యత తనదని అన్నారు. ఇప్పటివరకు తన రాజకీయ జీవితంలో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మనిషిగా, మీలో ఒకరిగా వుంటానిని అన్నారు. కార్యక్రమంలో జనసేన , టీడీపీ, బిజెపి శ్రేణులు , అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొన్నారు

# శిక్షణకు, విధులకు అధికారులు తప్పక హాజరుకావాలి

**తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున**
**సంబంధిత అధికారులకు ఫారం-12 పత్రాలు, ఆర్డర్ కాపీల అందజేత**



**విశాఖపట్నం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** ఎన్నికల విధులకు, సంబంధిత శిక్షణ సదస్సులకు అధికారులు, సిబ్బంది తప్పకుండా హాజరుకావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ. మల్లిఖార్జున ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ అప్పగించిన పని చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఎన్.ఐ.సి. అధికారులతో కలిసి కలెక్టరేట్ వీసీ హాలు నుంచి గురువారం ఉదయం డిజిటల్ ప్రక్రియలో పీవో, ఏపీవో, ఓపీవోలకు ఆయన ర్యాండమైజేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ క్రమంలో అక్కడ అధికారులకు జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఆయా నియోజకవర్గాలకు అధికారులను, సిబ్బందిని కేటాయించాలని సూచించారు. సంబంధిత ఆర్డర్ కాపీలను, పోస్టల్ బ్యాలెట్ వినియోగం నిమిత్తం ఫారం-12 పత్రాలను అందజేయాలని చెప్పారు. ఈ నెల 10, 12వ తేదీల్లో జరిగే శిక్షణ సదస్సులకు అందరూ విధిగా హాజరు కావాల్సిందేనని ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున హెచ్చరించారు.ఇదిలా ఉండగా అన్ని నియోజకవర్గాల్లో విధులు నిర్వహించాల్సిన పీవో, ఏపీవో, ఓపీవో కేటగిరీలకు సంబంధించిన సుమారు 13,500 మందికి ఎన్.ఐ.సి. అధికారులు గురువారం తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఎన్నికల కమిషన్ పేర్కొన్న నిబంధనలను పాటిస్తూ సిబ్బందిని కేటాయించారు. వీరంతా ఈ నెల 10, 12వ తేదీల్లో జరిగే శిక్షణ సదస్సులకు వారికి కేటాయించిన ప్రాంతాల్లో హాజరుకావాల్సి ఉంటుంది. ఈ మేరకు యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా ఏడు కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలకు సమగ్ర ఏర్పాట్లు చేసింది.



# ఆడారికి జన నీరాజనాలు

**పశ్చిమలో వైసీపీ జెండా ఎగరేస్తామని ఆనంద్ కుమార్ ధీమా**
**ఎమ్మెల్యే గా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ**



**విశాఖపట్నం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ జన నీరాజనాలు అందుకుంటున్నారు. అడుగడుగునా మహిళలు హారతి ఇస్తూ, ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుండడంతో పశ్చిమ నియోజక వర్గంలో వైసీపీ జెండా ఎగరనుందని ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం 92 వ వార్డు లో జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహర భాస్కరరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోపాలపట్నం లక్ష్మీ నగర్ ప్రాంతంలో ప్రారంభమైన ప్రచారంలో ఆడారికి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు సాలువలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇస్తూ, వైసీపీ కి పట్టం కట్టాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలందరికి అందుబాటులో ఉంటూ, సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే, వైఎస్ జగన్మోహన్ రెడ్డిముఖ్యమంత్రి అవ్వాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, ఓటు ను అభ్యర్థించారు. ప్రతిపక్ష పార్టీల కుట్రలకు బలికాకుండా, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పశ్చిమ నియోజకవర్గం కో అబ్జర్వర్ పేడాడ రమణ కుమారి, గేదెల మురళీకృష్ణ, గుని శెట్టి శ్రీనివాసరావు , గొర్లె అప్పలస్వామి నాయుడు, వివిధ వార్డుల కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు ,మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు,ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగ చలివేంద్రం ప్రారంభం...



**విశాఖపట్నం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వివేకానంద సంస్థ వారు వేసవికాలంలో ఉచిత మజ్జిగ, రాగి జావా చలివేంద్రాలను ప్రారంభిస్తున్నారు. ఈ చలివేంద్రం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు, డాక్టర్. జహీర్ అహ్మద్ గారు, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్సూద్ అహ్మద్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా వివేకనంద సంస్థ వారు ఎండ తీవ్రత దృష్ట్యా, ఈ ఉచిత మజ్జిగ చలివేంద్రాలను నిర్వహించడం జరుగు తుంది.బాటసారులకు, కార్మికులకు ఈ చలివేంద్రాలు ఎంతో ఉపశమనం కలుగు చేస్తాయని వారు తెలిపారు. మజ్జిగతో పాటు, రాగిజావని కూడా పంపిణీ చేయనున్నట్లు సంస్థ అధ్యక్షులు అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు

# జలజీవన పథకం పనులు పూర్తి చేయరుబిబిప్రజలు దాహం తీర్చరు



పద్మనాభం,ఏప్రిల్4 మేజర్ న్యూస్: మండలంలో పలు గ్రామాలలో ప్రజల దాహార్తిని తీర్చుడానికి కోట్లాది రూపాయలతో జలజీవన పథకంలో బాగంగా చేపట్టిన ఇంటింట కుళాయిలు ఏర్పాటు పనులు అధికారులు ,కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వల్ల ముందుకు సాగలేదు.దీంతో ప్రజలు తాగునీటికి కటకటలాడుతున్నారు. అయితే స్థానిక భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు హడావి డిగా ప్రతి గ్రామంలో ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు శంఖుస్థాపనలు చేసారు.సుమారు ఇరవై రోజులలో ఈ పైపు లైను పనులు పూర్తి చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని ఆయన అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆ ఆదేశాలను ఖాతరు చేయకుండా ప్రజలతో అధికారులు ఆటలాడుకుంటున్నారని నాయకులు విమర్శిస్తున్నారు. ఎన్నికల నిబందనలతో తమను అడిగే నాదులే లేరనే విదంగాహ అధికారులు, కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారని నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.అలాగే ఈ పైపులైను వెయ్యడానికి రోడ్లును ధ్వంసం చేసారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈ మంచినీటి పైపులైను పనులపై మండల ,జిల్లా ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు పర్యవేక్షించి ప్రజలకు మంచినీటిని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఆనంద్ కుమార్ కి మీ అండదండలుండాలి

**యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి**



**విశాఖపట్నం, ఏప్రిల్ 4, మేజర్‌న్యూస్:** పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న ఆడారి ఆనంద్ కుమా ర్ కి ప్రజల అండదండలు ఉండాలని యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి నియోజకవర్గ ప్రజలను కోరారు. ఆడారికి మద్దతుగా ఆయన సోదరి రమా కుమారి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ సురేష్ , వార్డ్ అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణలతో కలిసి స్థానికులను నేరుగా కలిసి ఓటును అభ్యర్థించారు. 59వ వార్డు, నక్కవానిపాలెంలో గడపగడపకు వెళ్లి ఆడారికిఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధి కావాలంటే వైసీపీ ప్రభుత్వం రావాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆడారి ఆనంద్ కుమార్ కి ఒక అవకాశం ఇచ్చి పశ్చిమంలో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేసారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితే ప్రజలకు మేలు జరుగుతుందని, ఈవిషయంలో ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు ,మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు ,ఆర్పీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో